
2లో...

## తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్ఫూర్తి దొడ్డి కొమరయ్య

మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి

ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 32

సహర్


ఉ॥ 04 : 43




# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 04, ఏప్రిల్ 2023 16 పేజీలు



# తొలి రోజు పది పరీక్ష ప్రశాంతం

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు పటిష్ట బందోబస్తు మధ్యన నిర్వహించారు. దీంతో ఉదయం 8 గంటల నుండే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. ఐదు నిమిషాల నిబంధన అమలులో ఉండడంతో విద్యార్థులు ఉరుకులు పరుగుల మీద పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో పాటు చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ అధికారులు పరీక్షను పర్యవేక్షించారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, సెయింట్ ఆల్ ఫ్రెండ్స్ పాఠశాలల్లోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు.



2 లో..

# వరి కోతలు షురూ

గ్రామాల్లో కూలీల కొరత

మిషన్లను వినియోగిస్తున్న రైతులు

నడిగూడెం, ప్రభాతవార్త

గ్రామాల్లో వరి కోతలు ప్రారంభమయ్యాయి. రైతులు యాసంగి వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ముందుగా సాగు చేసిన వరి కోతకు రావడంతో రైతులు వరి కోతలను ప్రారంభించారు. వ్యవసాయ బావులు, బోర్లు, సాగర్ ఎడమ కాలువ, చెరువుల కింద యాసంగిలో సాగు చేసిన వరి కోతలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే 10-20 శాతం మేరకు వరి కోతలు పూర్తి అయ్యాయి. మరో వారం రోజుల్లో పూర్తి స్థాయిలో వరి కోతలు పూర్తవనున్నాయి. గ్రామాల్లో తీవ్ర కూలీల కొరత ఏర్పడింది. వ్యవసాయ కూలీలు ఎండ వేడిమికి వరి కోతలు కోసేందుకు ముందుకు రావడం లేదు. ఉదయాన్నే ఉపాధి కూలీలకు వెళ్తున్నారే తప్ప వరి కోతలకు వచ్చేందుకు సుముఖత చూపడం లేదు. ఎండలకు భయాందోళన చెందుతున్నారు.

2 లో..



# ఘనంగా ప్రారంభమైన చౌడమ్మ లింగమంతుల స్వామి జాతర

ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

2 లో..


2లో...

# ఆగిన న్యాయశాఖ పరీక్ష

సర్వర్ డౌన్ కారణంగా వాయిదా..

న్యాయం చేయాలని ఆందోళన చేసిన అభ్యర్థులు

సూర్యాపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో మొన్న పేపర్ లీకేజీతో నిరుద్యోగులు సతమతమవుతుంటే నేడు తాండూరులో పేపర్ లీకేజ్ సంఘటన నలుగురిని కలిచివేసింది. తాజాగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీలో జరగాల్సిన న్యాయశాఖ పరీక్ష సర్వర్ డౌన్ కారణంగా పరీక్ష పేపర్ డౌన్‌లోడ్ కాకపోవడంతో వాయిదా పడింది. దీంతో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అభ్యర్థులు పరీక్ష కేంద్రం ముందు బైఠాయించి ఆందోళన

# ఎండ వేడిమికి ఉపశమనం పుచ్చకాయ


2లో...

గ్రీష్మంలో ప్రకృతిచ్చిన వరం

పుచ్చపండులో చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించే గుణం

# వరి కోతలు షురూ

(మొదటి పేజీ తరువాయి..)

ఈ క్రమంలో యంత్రాలను విరివిగా ఉపయోగిస్తున్నారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటాయో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో యంత్రాలను వినియోగించకపోతే అదునులో వరి ధాన్యం మార్కెట్‌కు చేరే పరిస్థితి మార్కెట్‌కు చేరే పరిస్థితి ఉండదు. కూలీల కోసం కూర్చుంటే అకాల వర్షాలు సంభవిస్తే చేతికొచ్చిన పంట నేలపాలవక తప్పదు. ఈ ఏడాది యాసంగిలో రైతులు ఎన్నో ఇబ్బందులను అధిగమించి వరి దిగుబడి సాధనకు చర్యలు తీసుకున్నారు. విద్యుత్ కోతలు, తెగుళ్ల ఒక వైపు, వారబంధీ మరొక వైపు తదితర సమస్యలు రైతులను వెంటాడాయి. దీంతో పెట్టుబడి కూడా పెరిగింది. తెగుళ్ల నివారణకే ఎకరానికి రూ. 5 నుండి 6 వేలు పెట్టుబడి పెట్టారు. ఎకరానికి రూ. 15 వేల నుండి 20 వేల వరకు పెట్టుబడి పెట్టి వరి సాగు చేశారు. ఆరుగాలం కష్టించి వరి సాగు చేయగా ఎకరానికి 30 నుండి 35 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చింది. ఎకరానికి 40 బస్తాల వరకు ధాన్యం దిగుబడి వస్తుందని భావించిన రైతులకు నిరాశే ఎదురైంది. వచ్చిన దిగుబడి పెట్టిన పెట్టుబడికి సరిపోతుందని రైతులు అంటున్నారు. మార్చిలో పలు ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానకు వరి పైర్లు దెబ్బతిన్నాయి. అధికారులు జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపారు. రైతుల పరిస్థితిని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఎకరాకు రూ. 10 వేలు నష్టపరిహారం ఇస్తామని ప్రకటించారు. దీంతో కొంత మేరకు రైతులు ఊపిరి పీల్చుకున్నారు. తిరిగి అవే పరిస్థితులు ఉత్పన్నమైతే పరిస్థితి ఏమిటనే ఉద్దేశ్యంతో రైతులు వరి కోతలను ముమ్మరం చేశారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడే ధాన్యాన్ని మార్కెట్‌కు, ఇంటికి తరలించాలనే యోచనలో రైతులు ఉన్నారు. అందుకే యంత్రాలను వినియోగించి పనులు వేగవంతం చేశారు. యంత్రాలతో వరి కోతలు, నూర్పిడి చేసినందుకు గాను గంటకు రూ. 3 వేలు చెల్లిస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు. పనులు తొందరగా ముగించాలనే ఉద్దేశ్యంతో తప్పనిసరి పరిస్థితుల్లో యంత్రాలను వినియోగించక తప్పడం లేదు. ఇదిలా ఉండగా వరి కోతలు ప్రారంభమై రైతులు ధాన్యాన్ని తరలిస్తున్నప్పటికీ నేటికీ ప్రభుత్వం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. తక్కువ ధరలకు మధ్య దళారీలకు ధాన్యాన్ని అమ్ముకుని రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఐకెపి కేంద్రాలు ప్రారంభించి గిట్టుబాటు ధర ప్రకటిస్తే రైతులకు ప్రయోజనం కలుగుతుంది. లేని పక్షంలో నష్టపోవడం ఖాయం. ఇప్పటికే కొందరు రైతులు మధ్య దళారీలకు, రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నారు. మార్కెట్ సౌకర్యం లేని రైతులు దళారీలు, రైస్ మిల్లర్లను నమ్ముకోక తప్పడం లేదు. గ్రామాల్లో ఐకెపి కేంద్రాలు ప్రారంభించాలని కొద్ది రోజులుగా రైతులు, పలు రాజకీయ పక్షాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. కానీ ఎక్కడా ప్రారంభించిన దాఖలాలు కనిపించడం లేదు. ప్రతి సంవత్సరం రైతులు పంట చేతికొచ్చే సమయానికి ఏదో ఒక సమస్యతో నష్టపోక తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి గిట్టుబాటు ధర కల్పించి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

# పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ పమేలా సత్పతి

రామన్నపేట, ఏప్రిల్3 ప్రభాతవార్త

రామన్నపేట మండల కేంద్రంలోని ఎస్.ఎస్.సి పరీక్ష కేంద్రాలను యాదాద్రి-భువనగిరి జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాల కేంద్రాలను పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల పాఠశాలలో మూడు పరీక్ష సెంటర్‌లను ఏర్పాటు చేయగా10వ తరగతి పరీక్షలకు 431మంది విద్యార్థులకు గాను



429 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలలో ఒకరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఒకరు హాజరు కాలేదు. పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా జరిగింది. అలాగే మండలంలోని కొమ్మాయిగూడెంలో వడగాలులకు నష్టపోయిన పంటపొలాలను, తోటలను పరిశీలించడంతో పాటు నష్ట వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంటనష్టపోయిన రైతులను గుర్తించి పరిహారాన్ని అందించేలా చూస్తామని వారు తెలిపారు. అనంతరం మండలంలోని వెల్లంకి రైతు వేదికలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించి ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. పంటల పరిశీలనలో వారి వెంట స్థానిక తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు, అధికారులు ఉన్నారు.

## ఆగిన న్యాయశాఖ పరీక్ష

చేశారు. సోమవారం న్యాయ శాఖలోని డిస్ట్రిక్ట్ కోర్టులో జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు మూడు సేషన్‌లలో ఆన్లైన్ ద్వారా పరీక్ష నిర్వహించాల్సి ఉండగా ఉదయం రెండు సెషన్లలో పరీక్ష నిర్వహించగా మూడో సేషన్ మధ్యాహ్నం 4:45 నుండి 6:45 వరకు జరగాల్సిన మూడో సెషన్ పరీక్ష సర్వర్ డౌన్ కారణంగా పేపర్ డౌన్‌లోడ్ కాలేదు. దీనితో అర్థాంతరంగా సాయంత్రం 6 గంటల తర్వాత పరీక్ష వాయిదా వేస్తున్నట్లు, త్వరలోనే పరీక్ష తేదీలను వెబ్‌సైట్‌లో ప్రకటిస్తారని సెంటర్ నిర్వాహకులు తెలపడంతో ఎలాంటి సమాచారం లేకుండా వాయిదా ఎలా వేస్తారని ప్రశ్నిస్తూ సుమారు 150 మంది అభ్యర్థులు కాలేజీ ముందు ఆందోళన చేశారు. దీనితో పోలీసులు సెంటర్ వద్దకు చేరుకొని అభ్యర్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికి అబ్యర్థులు న్యాయం చేయాలంటూ బిష్మించుకుని కూర్చోవడంతో పోలీసులు కొంతమంది అభ్యర్థులను స్టేషన్‌కు తరలించారు. దీంతో అబ్యర్థులు అక్కడి నుండి వెళ్లిపోయారు.

## ఎండ వేడిమికి ఉపశమనం పుచ్చకాయ

ప్రభాతవార్త-నల్లగొండ

వేసవి కాలం ప్రారంభమైంది. ఉష్ణోగ్రతలు 40డిగ్రీలకు చేరుకున్నాయి. మున్ముందు 45డిగ్రీల దాటిపోయే అవకాశాలున్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. వేసవిలో గ్రీష్మతాపం నుండి ప్రజలను అదుకునేందుకు ప్రకృతి అందించిన అద్భుత వరాలల్లో పుచ్చకాయ ఒకటి..వేసవి కాలంలో పండ్లలో రారాజు మామిడి అయినప్పటికీ వేసవి తాపాన్ని తీర్చేందుకు, చల్లదనాన్ని అందించి, అలరించి తియ్యటి రుచిని అందించే పుచ్చకాయలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది.వేసవి ఆరంభంలోనే మార్కెట్‌లోకి వచ్చి వేసవి పోయాక కూడా అందుబాటులో ఉండే పుచ్చకాయలు ప్రజలకు ఎండ తీవ్రత నుండి ఉపశమనాన్ని అందిస్తాయి.పుచ్చకాయ బరువులో తొంభై శాతం నిరే ఉంటుంది.ఇంత అదికంగా నీరున్న కాయ ఇదొక్కటే.పైన పచ్చగా ఉండే ఈ కాయలు లోపల ఎర్రటిరంగులో ఉండి నోరూరిస్తాయి.మార్చి మాసం మొదలు కాగానే మార్కెట్‌లోకి పెద్దఎత్తున వచ్చే పుచ్చకాయలు సిట్రెలస్- హల్గరిస్ కుటుంబానికి చెందినవి.పుచ్చకాయలను తర్బూజా, కలిన్‌గాడ్, వాటర్‌మిలన్ అనే వివిధ రకాల పేర్లతో పిలుస్తారు.పుచ్చకాయ ఎప్పుడు పుట్టిందో ఖచ్చితంగా తెలియకున్నా ఐదు వేల సంవత్సరాల క్రితమే పుచ్చకాయను పండించినట్లు ఆధారాలు ఉన్నాయని చిత్రకారులు తెలుపుతున్నారు.ఈ కాయ పైనున్న తోక్క లోపల ఉన్న విత్తనాలు తప్పించి అంతా తినదగినదే.పుచ్చకాయ రంగూ, రుచి తెగనచ్చిన ప్రజలు ఈ కాయలకు ఫలమాధుర్యపు రారాజుగా పట్టం కడుతున్నారు.

### ఎన్నెన్నో రకాలు....

పుచ్చకాయలు ఎన్నొన్నో రకాలు ఉన్నాయి.ఒక్కో పండుది ఒక్కో ప్రత్యేకత కలిగి ఉంటుంది.వీటిలో ముఖ్యమైనవి సుగర్‌బేబి,పూసాబేదానా, ఆర్కాజ్యోతి, ఆర్కామానిక్, మధు, మిలన్, మోహిని, దుర్గాపూర్ మీఠా, దుర్గాపూర్ కేసరి, అసాహి ఎంతో శ్రేష్ఠమైనవి.అన్ని మార్కెట్ యార్డులలోనే కాకుండా జాతీయ రహదారులపై గూడారాలు వేసుకుని మరీ వేసవి తాపాన్ని తగ్గించే పండ్ల మండుటెండలో విక్రయిస్తున్నారు.

### ఎండవేడికి ఉపశమనం....

ఎండ వేడికి పుచ్చకాయలు ముచి ఉపశమనాన్ని కలిగిస్తాయి.వేసవిలో దాహార్తిని తీర్చడంలో పుచ్చకాయలు ఎందో దోహద పడతాయి.పుచ్చకాయలు తింటే నీరు నీరు తాగిన విధంగా శక్తి జనిస్తుంది.శరీర చల్లదనానికి ఇవి చాలా మేలు చేస్తాయి.ఎసిడిటీతో బాధ పడేవారు, రక్త పోటు ఉన్న వారు, మూత్రనిండాలకు సంబంధించి వ్యాధిగ్రస్తులకు పుచ్చకాయలు ఎంతో మేలు చేస్తాయి.వీటిలో అధిక శాతం నీరే ఉండడంవల్ల ఇవి వేసవి కాలంలో ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి.పుచ్చకాయలలో నీటితో పాటు విటమిన్లు, చక్కెరలు, కాల్షియం, ఫాస్ఫరస్, థయామిన్, రిబోఫ్లేవిన్, నియాసిన్ తదితరాలు లభిస్తాయి.వేసవిలో శరీరం నుంచి స్వేదం,రూపంలో విడుదల అయ్యే లవణాల్ని ఈ పండు తినడం ద్వారా తిరిగి భర్తీ చేస్తుంది.పుచ్చపండులోని పీచు పదార్థం చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.

### వంద గ్రాముల పుచ్చకాయలో.....

నీరు 95.8 గ్రాములు, ప్రొటీన్ 0.2 గ్రా, కొవ్వు పదార్థాలు 0.2 గ్రా, పిండి పదార్థాలు 0.2 గ్రా, కాల్షియం 0.2 గ్రా, ఫాస్ఫరస్ 12 మిల్లి గ్రాములు, ఇనుము 7.9 మిల్లి గ్రాములు, సోడియం 27.3 మిల్లి గ్రాములు,పొటాషియం 160 మిల్లి గ్రాములు.వంద గ్రాముల పుచ్చకాయ తింటే 16 కిలో కాలరీల శక్తి లభిస్తుంది.

## తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్ఫూర్తి దొడ్డి కొమరయ్య

సూర్యాపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

సోమవారం తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్పూర్తి దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుడు దొడ్డి కొమురయ్య భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సాయుధ పోరాటంలో పోరాడి తన ప్రాణాలను అర్పించి ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలని అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ మోహన్‌రావు, జెడ్‌పీసీఈఓ సురేష్, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీదేవి, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

పెద్దఅడిశర్లపల్లి,ఏప్రిల్03ప్రభాతవార్త:



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి విజయఢంకా మోగించేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు,ముఖ్య నేతలు సైనికుల్లా పార్టీకి పని చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి,మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి,నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవిందర్‌కుమార్ పిలుపునిచ్చారు.సోమవారం నాడు దేవరకొండ నియోజకవర్గంలోని పెద్దఅడిశర్లపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద సాయి మణికంఠ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా కార్యకర్తలు నిలిచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేర్చడంలో కీలక బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు,పార్టీ శ్రేణులు సైనికులుగా పనిచేసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి అఖండ మెజారిటీతో హ్యాట్రిక్ విజయం కొట్టేలా కృషి చేయాలని ఆయన అన్నారు. భారతదేశంలోని మహారాష్ట్రతో సహా యావత్ దేశంలోని రైతాంగం,రైతు సంఘాల ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు బారులు తీరుతున్నారు.మధ్యప్రదేశ్,ఉత్తరప్రదేశ్,కర్ణాటక వంటి రాష్ట్రాల్లోని రైతాంగం మోడి ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యల్గూరి వల్లపురెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మ, మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండల్‌యాదవ్,బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మునగాల అంజిరెడ్డి,ఎంపిటీసీ ఫోరం మండల అధ్యక్షులు మేగావత్ బన్సీలాల్,సర్పంచులు గోర్ల సైదమ్మ శ్రీనివాస్, శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, శివాజీ. నరేందర్, రేటినేని ముత్యాపురావు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ శ్రీను,అన్ని గ్రామాల సర్పంచులు,ఎంపిటీసీలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన చౌడమ్మ లింగమంతుల స్వామి జాతర

### ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

సూర్యాపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:



బీఆర్ఎస్ ప్రభుత్వంలో జాతరలకు పునర్వైభవం వచ్చిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపురం శివారులోకి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే శ్రీ చౌడమ్మతల్లి జాతరకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లడుతూ తొమ్మిదేల్ల పాలనలో చౌడమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చివ్వెంల ఏసీఎస్ చైర్మన్ మారినేని సుదీర్‌రావు ఆధ్వర్యంలో చందుపట్ల నుంచి డీజే చప్పులతో కోలాటాలతో యాదవ బక్తులు చౌడమ్మ జాతర వరకు బారీ ర్యాలీతో గంపలు తీసుకెళ్లారు. డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్యయాదవ్, చివ్వెంల పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుదీర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

కోదాడ రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షలు పట్టణంలో ప్రశాంతంగా ప్రారంభమైనట్లు కోదాడ డివిజనల్ విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ పేర్కొన్నా న్నరు. పట్టణంలోని 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. సోమవారం జరిగిన తెలుగు పరీక్షకు గాను 2194 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 2187 మంది హాజరు కాగా ఏడుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. సిసి రెడ్డి విద్యానిలయం పరీక్షా కేంద్రంలో ఒకరు, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పరీక్షా కేంద్రంలో ఒకరు, కట్టా శ్రీ సాయి భవాని మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో ఒకరు, తేజ టాలెంట్ స్కూల్ పరీక్షా కేంద్రంలో ముగ్గురు, ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ పరీక్షా కేంద్రంలో ఒకరు పరీక్షలకు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. ఎటువంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

## బిఎస్పీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి

అనంతగిరి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో బిఎస్పీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న బిఎస్పీ రాష్ట్ర మహిళా నాయకురాలు వెంపటి నాగమణి హాజరై మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాట నిప్పు కణిక అని, ఆయన స్ఫూర్తితో యువత మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు గొప్ప ఉద్యమం చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంపటి నాగమణి, సంగీతరావు, శీలం వరమ్మ, నరేష్, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

అనంతగిరి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని వైఎస్ఆర్‌సిపి నాయకులు తూమాటి ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మొగలాయి కోట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ నిర్మాణ పనులను ఆయన సోమవారం పరిశీలించారు. అనంతరం దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 5 లక్షలను అందిస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా సోమ వారం కొంత నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు తూమాటి ఉపేందర్‌రెడ్డి ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, నారాయణరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

అనంతగిరి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య 96వ జయంతిని సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ సంతోష్ కిరణ్ దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చురుకైన పాత్ర పోషించి అతి చిన్నవయస్సులోనే మృతి చెందారన్నారు. వెట్టి చాకిరీ, దోపిడికి వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ప్రభుత్వం అధికారకంగా జయంతి వేడుకలను నిర్వహిస్తుంది. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో జగదీష్, ఏఈఓ హర్ష, జానకిరాంరెడ్డి, గిరిప్రసాద్, జగదీష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈదర మృతి సమాజానికి తీరని లోటు

కోదాడ రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



వామపక్ష భావజాలాల్ని పునికిపుచ్చుకుని సమాజాన్ని చైతన్యపరిచేందుకు అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి ఈదర సత్యనారాయణ అందరికీ ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డిలు అన్నారు. సోమవారం పట్టణంలోని ఎల్డర్స్ రిటైర్డ్ యేషన్ సొసైటీ ఫంక్షన్ హాల్‌లో మేకల వెంకట్రావ్ అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ, ఉద్యమ నేతగా, పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడిగా అందరి ఆదరాభిమానాలు చూరగొన్నారన్నారు. యుటిఎఫ్ సంఘం బలోపేతానికి వారు ఎనలేని కృషి చేశారని, వారి మృతి ఉపాధ్యాయ సంఘాలకు తీరని లోటన్నారు. జనవిజ్ఞాన వేదిక ద్వారా సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, అశాస్త్రీయ విధానాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు వారు విశేష కృషి చేశారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. వారి ఆకస్మిక మరణం వారి కుటుంబంతో పాటు సమాజానికి తీరని లోటన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తూ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండు రంగారావు, ఎర్నేని వెంకటరత్నం బాబు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అంది సత్యం, నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ముత్యాలు, గన్నా చంద్రశేఖర్, దొడ్డా నారాయణ, వందిరి నాగిరెడ్డి, జుట్టుకొండ బసవయ్య, ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు, రావెళ్ల సీతారామయ్య, పెదనాటి వెంకటేశ్వరరావు, ముత్తవరపు రామారావు, అరుణ, నలజాల శ్రీనివాసరావు, తుమ్మలపల్లి భాస్కర్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజలెవరూ సంతోషంగా లేరు

కోదాడ టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజలెవరూ సంతోషంగా లేరని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 26వ వార్డు భవానినగర్‌లో బాగ్దాద్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. దేశంలో, రాష్ట్రంలో పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని రానున్న ఎన్నికల్లో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు చేయడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అన్నారు. పార్టీని బలోపేతం చేయడంతో పాటు స్థానిక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, నాయకులు పాలూరి సత్యనారాయణ, ఆవుదొడ్డి ధనమూర్తి, బాల్‌రెడ్డి, బాబా, భాజాన్, బాల్దూరి సుధాకర్, అక్కిరాజు రజనీకాంత్, దాదావలి, హమీదా, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతలకు సన్మానం


కోదాడ రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



శ్రీరామరక్ష డిజిటల్ మీడియా సర్వీసెస్ ఆధ్వర్యంలో వైష్ణవ సంఘం సూర్యాపేట వారు ఉగాది పురస్కారాల కార్యక్రమంలో భాగంగా ఉత్తమ అర్చకరత్న అవార్డులు పొందిన సిరికొండ రామకృష్ణమాచార్యులు, సిరికొండ గాయత్రీ ఆచార్యులు, ఉత్తమ జ్యోతిష్యరత్న అవార్డు పొందిన కాందూరి వంశీకృష్ణ ఆచార్యులను సోమవారం వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించి శ్రీ సత్యసాయి రైస్ కార్పోరేషన్ మేనేజింగ్ పార్ట్‌నర్ కేశా వెంకటేశ్వర్లు, సుజాతల సౌజన్యంతో 50 కెజిల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ కార్యదర్శి సేకు శ్రీనివాసరావు మాట్లాడుతూ అవార్డులు పొందిన పూజారులకు అభినందనలు తెలిపారు. కోదాడ వాసులకు అవార్డులు దక్కడం జిల్లాకే గర్వకారణమన్నారు. ఇటువంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి సతీష్‌బాబు, కోశాధికారి వెంపటి ప్రసాద్, చల్లా విజయశేఖర్, ఒరుగంటి రమాదేవి, దోగుపర్తి హైమావతి, చల్లా లక్ష్మీనర్సయ్య, బండారు శ్రీనివాసరావు, రంగా కోటేశ్వరరావు, గుడుగుంట్ల సాయి, కొత్త శ్రీకాంత్, గరిడేపల్లి లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య ఆశయాలు సాధిస్తాం

కోదాడ రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధిద్దామని బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణంలోని గాంధీ పార్కు వద్ద దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడులను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమురయ్య పాత్ర కీలకమైందని కొనియాడారు. భూమి, భుక్తి, తరతరాల బానిస బతుకుల విముక్తి కోసం పోరాడి తుపాకి తూటాలకు నేలకొరిగిన తెలంగాణ తొలి అమరుడని కొనియాడారు. కొమురయ్య స్ఫూర్తితో మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న మనం అదే స్ఫూర్తితో దొరల తెలంగాణను పాతిపెట్టి బహుజన తెలంగాణ సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి గుండెల ధర్మేందర్, జిల్లా అధ్యక్షుడు బుడిగె మల్లేష్ యాదవ్, కందుకూరి ఉపేందర్, వెంపటి నాగమణి, ముదిగొండ నాగయ్య, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 21వ వార్డులో పోషణ పక్షం కార్యక్రమం

కోదాడ టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో సోమవారం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన, సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా గర్భిణీలు ఏ విధమైన పోషకాహారాన్ని తీసుకోవాలో వార్డు కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్‌యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సుమ, ఆర్‌పి అరుణాంజలి, ఆశా వర్కర్ కవిత, అంగన్‌వాడీ ఆయా, గర్భిణీలు, పిల్లలు పాల్గొన్నారు.



# అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

*తుంగతుర్తి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:*
అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయతో పనిచేసి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వేసవి ఉన్న దృష్ట్యా గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ అధికారులు



సమయాన్ని సారం వీటికి విడుదల చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న వాటర్ ట్యాంకుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే మండలంలోని కొన్ని గ్రామాల్లో నీళ్ల రావడం లేదని సభ్యులు సభలో తెలుపుతున్నారని అసంపూర్తి పనులు త్వరగతిన పూర్తి చేసి మిషన్ బగీరథ నీటిని అందించాలన్నారు. తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 69వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దొడ్డి కొమురయ్య జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, ఎంపీడీఓ భీమ్‌సింగ్ నాయక్, తో పాటు వివిధ శాఖల అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలి

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 3:*



సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని హాలియా మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 30వ తేదీ వరకు ఆస్తి పన్ను చెల్లించే వారికి 5 శాతం రాయితీ కల్పించినట్లు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆస్తి, నల్లా పన్నులను చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## పదవ తరగతి పేపర్ బయటకు రావడంపై సమగ్ర విచారణ చేయాలి




*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 3:*
పదవ తరగతి పేపర్ బయటకు రావడంపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కొరే రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ టీఎస్‌పీఎస్‌సీ పరీక్ష పత్రాన్ని లీక్ చేసిన ఘటన మరువకముందే నల్లగొండ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలు ర్యాంకుల కోసం పలు నియోజకవర్గాల్లో పదవ తరగతి తెలుగు పరీక్ష పేపర్ మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ పలు మండల కేంద్రాల్లో బయటకు వచ్చిందన్నారు. పరీక్ష ప్రారంభం అయిన గంటలోనే వాట్సాప్‌లో పేపర్ బయటకు వచ్చిందని లక్షాది మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని వారికి ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

## అస్తి పన్నును చెల్లించిన మున్సిపల్ చైర్‌పర్సన్



*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 3:*
2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 30వ తేదీ వరకు అస్తి పన్ను చెల్లించే వారికి 5 శాతం రాయితీ కల్పించడం జరిగిందని కావున హాలియా మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య సోమవారం వారి యొక్క ఇంటి పన్నును చెల్లించి 5 శాతం రాయితీని వినియోగించుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలు కూడా ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



*నూతనకల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:*
కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ చూడి లింగారెడ్డి, ఉపసర్పంచ్ మరికంటి పరమేష్, వైద్యాధికారి కీసర ఆశితరెడ్డి, కరుణాసాగర్, శిరీష, మనిషా, మాణిక్యమ్మ, కార్యదర్శి సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు పన్నాల సైదిరెడ్డి, పల్స శ్రీహరి, పందు మహేష్, గుండు లింగయ్య, నర్సయ్య, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్ష



*పెన్‌పహాడ్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:*
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ఎంపీపీఎస్ పాఠశాల్లో పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద బారి బందోబస్తు ఏర్పాటు చేసి పరిసర ప్రాంత గృహాల వారికి, జిరాక్స్ కేంద్రాలకు నోటీసులు జరిచేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. రెండు కేంద్రాల్లో 289 మంది విద్యార్థులు నూరు శాతం హాజరైనట్లు ఎంఈఓ నకిరేకంటి రవి తెలిపారు. పరీక్ష కేంద్రాలను తహశీల్దార్ శేషగిరిరావు సీటింగ్ స్క్వాడ్స్ స్వప్న, కృష్ణారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరిడెంట్లు వెంకన్న, శ్రీనివాస్ ఇన్విజిలేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోండి

*ఆత్మకూర్ఎస్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:*



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న బాధిత కుటుంబాలు నివాసాల క్రమ బద్ధికరణ కోసం జీఓ నెం.58, 59కు ఈ నెల 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ పుష్ప సోమవారం కోరారు. జీఓ నెం. 58 ప్రకారం 125 గజాల లోపు నివాసం ఉంటే ప్రభుత్వం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నదన్నారు. జీఓ నెం.59 ప్రకారం 126 గజాలు నుంచి ఎక్కువుంటే నిర్ణిత ఫీజు చెల్లిస్తే చేస్తామన్నారు. మండలంలో బాధితులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## పది పరీక్షలు ప్రారంభం

*అర్వపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:*
జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా మొత్తం విద్యార్థులు 344 ప్రారంభమయ్యాయి. రెండు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అర్వపల్లిలోని కేజీబీవీ పాఠశాల, జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా 344 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారు. రెండు సెంటర్లకు గాను ఇద్దరు చీటింగ్ స్క్వాడ్స్, ఇద్దరు చీఫ్ సూపరెంటెంట్లు, నలుగురు పరీక్ష సిబ్బంది, 17 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేశారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లా నుండి ఫ్లయింగ్ స్క్వాడ్ సలీం షరీఫ్ కేంద్రాన్ని పరిశీలించారు.

## నేడు సర్వసభ్య సమావేశం

*పెన్‌పహాడ్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం అధ్యక్షతన నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు ప్రారంభమైయ్యే ఈ సమావేశానికి గ్రామాల్లోని ప్రజా సమస్యలు తెలియజేసేందుకు, వాటి పరిష్కారానికి కృషి చేయడం కోసం అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తగిన సమాచారంతో సకాలని హాజరు కావాలని కోరారు.

## ఆర్థిక సహాయం అందజేత



*నూతనకల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన వీరమల్ల అంజమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో సూర్యాపేటలోని వికేర్ హాస్పటల్లో చికిత్స చేసుకుంటుండగా తుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ ఆదేశానుసారం సోమవారం వారిని పరామర్శించి ఆర్థిక సహాయంగా పదివేల రూపాయలను సర్పంచ్, పీఏసీఎస్ చైర్మన్ కనకటి సునీత వెంకన్నలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, ఆలయ చైర్మన్ పల్ల వెంకన్న, ఉపసర్పంచ్ మన్యం రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు పెద్దింటి మధు, దిందుగాల నగేష్, రాచకొండ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీపీ



*పెన్‌పహాడ్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:*
స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ నెమ్మాది బిక్షం సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వివిధ గదులను పరిశీలించి మాట్లాడారు. ఆరోగ్య కేంద్రాన్ని శుభ్రంగా ఉంచాలని సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు సేవలు అందించాలని ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో మార్చి వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆ ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, పీఏసీయస్ చైర్మన్ నాతల జానకిరాంరెడ్డి, తూముల ఇంద్రసేనారావు, ఊరుకొండ రాదాకృష్ణ, గంగారపు శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కవిత లక్ష్మీనరసింహారెడ్డికు ఘనసన్మానం

**మోత్కూరు, (ప్రభాతవార్త :**



ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్‌గా రెండవ సారి మోత్కూరు నుండి ఎన్నికైన డాక్టర్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాలు మున్సిపల్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు కట్ట ఇందిరాజ్యోతి, మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత, దబ్బేటి శైలజ, మొగుళ్ళ అనురాధ, మెట్టు జానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన 10 పరీక్షలు

**మోత్కూరు, (ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల వ్యాప్తంగా 3 పరీక్షలు నిర్వహించే సెంటర్లు ఉండగా 482 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా నాటికి నూరు శాతం విద్యార్థులకు పరీక్షలు హాజరై పరీక్షలు రాసారని, ఒక్కరు కూడా గైర్హాజరు అవ్వలేదని మండల విద్యాశాఖాధికారి వేపైరి శ్రీధర్ తెలియజేశారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా మౌళిక వసతులు పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు. ప్రథమ చికిత్స విభాగంతో పాటు మంచినీరు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది. ఇదిలా ఉండగా స్థానిక తహసీల్దార్, పోలీసు అధికారులు వచ్చి పరీక్ష నిర్వహణను పరిశీలించారు.

## ఘనంగా గట్టు మైసమ్మ జాతర

### -బోనం ఎత్తి మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే సునీత

**బొమ్మలరామరం (ప్రభాతవార్త):**




మండల కేంద్రంలో ఘనంగా గట్టు మైసమ్మ జాతర సోమవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్, ఉపసర్పంచ్ జాపల్లి భారత్ నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అఖండ దీపంతో మొదలై బండ్లు బోనాలతో మొక్కులు తీర్చుకున్నారు. ఆనవాయితీగా గ్రామంలో ప్రతి కుటుంబం నుండి బోనం, మొక్కులు చెల్లించుకున్నారు. కోరికలు తీర్చే కొంగు బంగారంగా అమ్మవారు ప్రసిద్ధి. అమ్మవారి దర్శనానికి చుట్టూ పక్కల జిల్లాలు హైదరాబాద్, మేడ్చల్, సంగా రెడ్డి జిల్లాల నుండి భారీగా జనాలు వచ్చారు. ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రతి సంవత్సరం బోనం ఎత్తి మొక్కు తీర్చుకుంటారు. మొక్కుల్లో భాగంగా సోమవారం అమ్మవారికి బోనం ఎత్తి మొక్కు తీర్చుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు. ఎస్ఐ వెంకన్న ఆధ్వర్యంలో బారి బందోబస్తు ఏర్పాటు చేశారు.

**-అమ్మవారిని దర్శించుకున్న పలువురు**

గట్టు మైసమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని బీజేపీ నాయకులు పడాలా శ్రీనివాస్, మెట్టు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ ఆలేరు ఇంచార్జి బీర్ల ఐలయ్య, ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, ఎంపీడీఓ బి.సరితా, ఎమ్మార్వో పద్మ సుందరి, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురికి వితంతు పెన్షన్ల మంజూరు

**తుర్కపల్లి (ప్రభాతవార్త):**



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ముగ్గురు వితంతువులకు నూతన పెన్షన్ మంజూరైనట్లు సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్ సోమవారం తెలి పారు. మండల కేంద్రానికి చెందిన పుల్లెల లింగమ్మ, తరుణ్ అమృత, హోలీ మాబీలకు నూతన పెన్షన్ మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలజ, పోస్టాస్టర్ సాయిదీపిక, కారోబార్ యాదిరెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫాం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన రామకృష్ణారెడ్డి

**మోత్కూరు, (ప్రభాతవార్త :**



మోత్కూరు మండలం కొండగడప (జటంగిబావి) గ్రామ రైతు జటంగి ప్రశాంత్ వ్యవసాయ క్షేత్రంలో 3.5 ఎకరాల్లో ఆయిల్‌ఫాం మొక్కలను నాటే కార్యక్రమాన్ని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి మొక్కను నాటి ప్రారంభించారు. అనంతరం రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్‌ఫాం సాగులో ఉన్న మెళుకువలు, సాగు వలన కలిగే లాభాలు రైతులకు వివరించారు. ఆయిల్‌ఫాం సాగుతోనే రైతుల ఆర్థికాభివృద్ధి, రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్‌పాం సాగును విస్తరణకు శ్రీకారం చుట్టారని అన్నారు. రైతులు మూస పద్ధతిలో ఒకే పంట కాకుండా కాలానికి అనుగుణంగా శ్రమ తక్కువగా ఉండి అధిక ఆదాయానిచ్చే పంటల వైపు రైతులు అడుగులు వేయాలని, అలా చేసినప్పుడే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. అలాటి వాటిలో ముఖ్యమైన పంట ఆయిల్‌ఫాం సాగులో దీనిలో శ్రమ తక్కువగా ఉంటుందని, కూలీల అవసరం పెద్దగా ఉండదని, అలాగే చీడపీడల బెడద కూడా ఉండదని, పండించినటువంటి పంటను అమ్ముటానికి దళారీ వ్యవస్థ ఉండదని ఆయిల్‌ఫెడ్ సంస్థనే కొనుగోలు చేస్తుందని, దీనితో పాటు పంటను ఫ్యాక్టరీ దగ్గరకు తీసుకువెళ్ళేందుకు రవాణా ఖర్చులు కూడా ఇవ్వడం జరిగిందని కావున రైతులందరూ ఆయిల్‌పాం సాగువైపు దృష్టి పెట్టాలని అన్నారు. మన జిల్లా, మండల ప్రజలకు ఈ పంట కొత్తదని ఎలాంటి అపోహలకు గురి అవ్వవద్దని, ఆయిల్‌ఫెడ్ సిబ్బంది అందుబాటులో ఉంటూ మీకు ఆయిల్‌ఫాం సాగులో సలహాలు, సూచనలు ఇస్తుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు కొండసోంమల్లు, దండెబోయిన వెంకన్న, లెంకల వేణు, అంబటి నర్సయ్య, దండెబోయిన నాగరాజు, దొండ నర్సయ్య, కొమ్మూరి యాదిరెడ్డి, కాలం నరేందర్‌రెడ్డి, భాస్కర్, ఆయిల్‌ఫెడ్ జిల్లా అధికారి ప్రవీన్, ఫీల్డ్ ఆఫీసర్ మమత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కోసమే ఆత్మీయ సమ్మేళనాలు

**ఆత్మకూరు(ఎం), (ప్రభాతవార్త :**



రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసమే గ్రామీణ స్థాయిలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి అన్నారు. సోమ వారం మండలంలోని కూరెళ్ళ గ్రామంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. గ్రామగ్రామాన ప్రజాసంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపడం కోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ ప్రాంతానికి సాగునీటి సౌకర్యం కల్పించే బూాగ్యాదిగాని కాలువ నిర్మాణాన్ని పూర్తి చేసి సాగు నీరు అందించనున్నట్లు తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ మళ్ళీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, ఆత్మీయ సమ్మేళనం జిల్లా ఇంచార్జ్ యాదవరెడ్డి, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, డీఎల్‌డీఏ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు మోతె సోమిరెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బీసు చంద్రగౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ బాసబోయిన ఉప్ప లయ్య, మండల బీఆర్ఎస్ నాయకులు యాస ఇంద్రారెడ్డి గోరె భిక్షపతి, సోలిపురం అరుణ, యాస కవిత, గ్రామాల ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## సదరం సర్టిఫికేట్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

**యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త :**

ఏప్రిల్ 2023 మాసంలో జరుగు సదరం క్యాంపు రెన్యూవల్ దరఖాస్తులు కొత్తగా సదరం సర్టిఫికేట్ కావాలనుకునే వారు సంబంధిత మండలంలో గల మీ సేవా కేంద్రం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, డిఆర్‌డిఏ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆర్థోపెడిక్ (శారీరక లోపం ఉన్నవారు) ఈ నెల 6,15,20,29వ తేదీలలో దరఖాస్తు చేసుకోవాలని ఒక్కొక్క స్లాట్‌లలో 30 కొత్తవి దరఖాస్తులు చేసుకోవచ్చునని, అదేవిధంగా 10 రెన్యూవల్ చేసుకోవచ్చునని తెలిపారు. కంటి లోపం ఉన్న వారు ఈ నెల 26వ తేదీన ఒక్కొక్క స్లాట్‌లలో 20 కొత్తవి దరఖాస్తు చేసుకోవచ్చునని, 10 రెన్యూవల్ చేసుకోవచ్చునని తెలియజేశారు. మానసిక రుగ్మత కలవారు ఈ నెల 17వ తేదీన దరఖాస్తు చేసుకోవాలని, ఒక్కొక్క స్లాట్‌లో 30 కొత్తవి చేసుకోగా 10 రెన్యూవల్ చేసుకోవచ్చునని తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారు ఈ నెల 11వ తేదీన దరఖాస్తు చేసుకోవాలని 30 కొత్తవి, 10 రెన్యూవల్ చేసుకోవచ్చునని తెలిపారు. ముఖ్యంగా మోకాళ్ళ నొప్పులు, మునతి తనముతో బాధపడుతున్న వారు, గుండె, కిడ్నీ, లివర్, క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, బ్లడ్ క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక రోగాలు ఉన్నవాళ్ళు సదరం క్యాంపుకు దరఖాస్తు చేసుకోకూడదని పేర్కొన్నారు. కావున అర్హత ఉన్న వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. డాక్టర్ల బృందం పరీక్ష నిర్వహించి దివ్యాంగ శాతాన్ని నిర్ధారించిన తరువాతనే సదరం సర్టిఫికేట్ ఇవ్వబడునని తెలిపారు. ఆయా తేదీలలో ఒక వేళ డాక్టర్ అత్యవసర పరిస్థితులలో అందుబాటులో లేని యెడల ఆ రోజు జరిగే సదరం క్యాంపు రద్దు చేయబడుతుందని, మీ సేవా కేంద్రంలో బుక్ చేసుకున్న తేదీ నాడు మాత్రమే సంబంధిత దివ్యాంగులు ఏరియా హాస్పిటల్ భువనగిరి ధృవపత్రాలతో అనగా ఆధార్‌కార్డ్, ఫోటో, రేషన్‌కార్డ్, ఓటర్ కార్డ్, డాక్టర్ రిపోర్టులు తీసుకుని సదరం క్యాంపుకు హాజరు కావాలని తెలియజేశారు. ఈ మీసేవలో స్లాట్‌లు నేటి నుండి ఉదయం 11 గంటలకు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. కావున దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు.

## దొడ్డి కొమరయ్య 96వ జయంతి వేడుకలు

**వలిగొండ (ప్రభాతవార్త):**

తెలంగాణ దొడ్డి కొమరయ్య 96వ జయంతిని పురస్కరించుకుని సోమవారం స్థానిక కురుమ సంఘం సమీపంలో ఆయన చిత్రపటానికి కురుమ సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి, పలువురు మాట్లాడుతూ.. 1969 సంవత్సరం తెలంగాణ ఉద్యమంలో 369 మంది తెలంగాణ బిడ్డల చావులకు కారణమైన కాసు బ్రహ్మానందరెడ్డి పేరు మీద ఉన్నటువంటి హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్కును దొడ్డి కొమరయ్య పేరుగా నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె లక్ష్మయ్య, లింగస్వామి, శేఖర్, నవీన్, మారయ్య, ఉలిపే మల్లేశం, మేడే నర్సింహ, కుందారపు కొమరయ్య, ఉలిపే పాండు, దేగల పాండు, సాయిని యాదగిరి, బచ్చు శ్రీనివాస్, ఆయిటిపాముల ప్రభాకర్, మైసొళ్ళ గిరి, జూకంటి నర్సింహ, అరిగె మల్లేశం, రెగు కొమరయ్య, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

గుర్రంపోడ్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :

ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి జగదీష్‌రెడ్డి, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర మాజీ అప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. గుర్రంపోడ్ పార్టీ ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే నోముల కుమార్‌కి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కోలా టాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ జానారెడ్డి 35ఏళ్ళ తన రాజకీయ జీవితంలో 17 సంవత్సరాలు మంత్రిగా పనిచేసి కృష్ణానది ప్రక్కన ఉన్నటువంటి గ్రామానికి కూడా మంచినీళ్ళు ఇవ్వలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కేసిఆర్ సారథ్యంలో శాసనసభ్యులు ఎమ్మెల్యే నోముల భగత్ నిత్యం ప్రజల్లో ఉంటూ విరామం లేకుండా శంకుస్తాపనలకు తిరుగుతున్నాడని, జానారెడ్డి నాగార్జునసాగర్ నియోజక వర్గ చరిత్రలో 35 సంవత్సరాలలో ఎన్ని నిధులు అయితే వచ్చాయో అంతకంటే ఎక్కువ నిధులు కేవలం మూడు సంవత్సరాలలోనే నాగార్జున సాగర్ నియోజకవర్గానికి వచ్చాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఫోరంజిల్లా అధ్య క్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, మండల అధ్య క్షుడు గజ్జల చెన్నారెడ్డి, బహునూతల నరేందర్, సీనియర్ నాయకులు బలగం



సుదర్శన్‌రావు, హాలియా మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రరెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి వజ్జ ధనుంజయ, పిఏసిఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షుడు వెలుగు రవి, అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్‌కుమార్, ప్రచార కార్యదర్శి నల్లబెటి పురుషోత్తం, సంయుక్త కార్యదర్శి పోలె చక్రవర్తి, జిల్లా నాయకులు పోలేని ముత్యాలు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దోతి చంద్రమౌళి, సర్పంచ్‌లు చాదచక్రవర్తి, నాగరాజు నాయక్, కామాల్ల నర్సింహ్మ, జక్కల భాస్కర్, కేశని యాదగిరిరెడ్డి, పోలె రామ చంద్రం, బద్రి యాదయ్య, మండలి దీప రాములు, చంద్రమౌళి, పద్మవెంకటేశ్వర్లు, బొమ్ము బాలమల్లయ్య, మర్రి సైదులు, సల్వాజీ నగేష్, బాల్‌రెడ్డి, బచ్చనబోయిన శ్రీను, మాజీ సర్పంచ్‌లు రంగరాజు వెంకటేశ్వర్లు, జలా మల్లేష్, ఎంపిటిసిలు పురం హేమలత వేణు, గట్టుపల్లి శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సంజీవరెడ్డి, కేసని వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు మేకల వెంకట్‌రెడ్డి, భాషపాక యాదయ్య, తరివెంకటయ్య, ఉపేందర్‌రెడ్డి, దాసరి యాదయ్య, ధైద శ్రీనివాస్‌రెడ్డి, టివైఎస్ ఆర్గనైజర్ వెలుగుశంకర్, మండల మహిళా అధ్యక్షురాలు కంచర్ల శ్రీవాణి, మండలయూత్ అధ్య క్షులు కుప్ప పృధ్వీరాజ్, మండల రైతు సంఘం అధ్యక్షులు తెలీకుంట్ల కుర్మారెడ్డి, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షుడు బొంగరాల శ్రీను, ప్రదభానాన కార్యదర్శి మేడి వెంకన్న, మండల బిఆర్ఎస్‌వి అధ్యక్షులు ఏలుకొండ నగేష్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్, ఉప అధ్యక్షులు కట్ట సత్యనారాయణ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సిరాజ్, కో ఆప్షన్‌సాహెబ్ అలీ, శివర్ల శ్రీను, వడిత్య తానేష్, మరపాక చిరంజీవి, మేకల అమరేమదర్‌రెడ్డి, గంగిరెడ్డి సైదిరెడ్డి, మోపురి గోవర్ధన్‌చారి, మేడి లింగయ్య, మురళిచారి, మోపురి చంద్రమౌళి, సయ్యద్ బాబా, చంటి బాలరాజు, కమల్ల రాములు, సహదేవ్, నిరసనమెట్లు సందీప్, సింగం నాగరాజు, పోలెని నర్సింహ్మ, ఆవుల కుమార్, తరి యాదయ్య, చివర్ల రామలింగం, పుట్టపాక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు దాహార్తి తీర్చడానికే చలివేంద్రాలు

## ప్రాణదాతలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు మెరుగుమల్ల రాజ్

నకిరేకల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :




ప్రజలకు వేసవిలో దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగ పడుతాయని ప్రాణదాతలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్ర ఏర్పాటు చేశామన్నారు. వ్యవస్థాపకులు మాట్లాడుతూ కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయగా ముఖ్య అతిధులుగా మాజీ ఎంపిటిసి కీర్తిలక్ష్మివెంకన్నగౌడ్ పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. అక్కడ ఉన్నవారికి నీళ్ళు అందించారు. ఈసందర్భంగా మాజీ ఎంపిటిసి కీర్తి వెంకన్నగౌడ్ మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రాణదాతలు ఫౌండేషన్ చైర్మన్ గ్రూపు సభ్యులని అభినందించారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పాటుపడాలని ఆకాంక్షించారు. మన గ్రామ వాస్తవ్వాడైన మెరుగుమల్ల రాజ్ మానవసేవే మాధవ సేవ అంటూ ప్రతి నిమిషం ప్రజల శ్రేయస్సు కోసమే పాటుపడుతూ రక్తదాన ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోతూ ప్రతి ఒక్కరు ఏదో ఒక సందర్భంగా రక్తదానం చేసే విధంగా తోడ్పడుతూ బాధితుల కళ్ళల్లో ఆనందాన్ని నింపుతూ ముందుకు సాగుతూ మరెన్నో కార్యక్రమాలు మనసారా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కీర్తి వెంకన్న, మెరుగుమల్ల భిక్షం పాండు నాగయ్య, రాములు, ఉపేందర్, సత్తిరెడ్డి, కృష్ణరెడ్డి, ప్రభాకర్, అనిల్, నాగయ్య, సైదులు, అశోక్, రమేష్, గ్రామనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సంక్షేమం గురించి పాటుపడేది కాంగ్రెస్ పార్టీనే


తిప్పర్తి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:



పేద ప్రజల సంక్షేమం గురించి పాటుపడేది కాంగ్రెస్ పార్టీనె అని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం తిప్పర్తిలో మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలలో తమ పబ్బం కడుగు కోవడానికి అధికార పార్టీలు రాజకీయ జిమ్మిక్కులు చేస్తున్నాయి. మతం పేరుతో బిజెపి పార్టీ మారణ హోమాలు సృష్టించడానికి సిద్దమవుతోంది తప్ప, పేద ప్రజలకు క్షేమం కోసం పాటుపడ్డ దాఖలాలు లేవు. కేసిఆర్ లాంటి ప్రాంతీయ పార్టీ నాయకులు ప్రాంతం పేరుతో గిల్లి కజ్జాలకు దిగుతుంటారు. ప్రజల ప్రయోజనాలు కాపాడడానికి ఏమాత్రం ప్రయత్నించరు. కాంగ్రెస్ పార్టీ ఒక్కటే పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుంది అనడానికి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ప్రవేశపెట్టిన రెండు పథకాలు చక్కటి నిదర్శనం. యూపిఏ పాలనలో రూ. 400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర మోడీ పాలనలో రూ. 1150 కు చేరుకుంది. ఈనెల 1వ తేది నుండి కాంగ్రెస్ పాలితరాష్ట్రం రాజస్థాన్‌లోని ఆశోక్ గెహ్లాట్ ప్రభుత్వము రూ. 500కే అందించనున్నది. మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అని నమ్మబలికాడు. ఇంటికొక ఉద్యోగమని వాగ్దానం చేసిన కేసిఆర్ తెలంగాణ యువతను నమ్మించాడు. ఉద్యోగాలు ఇవ్వకపోగా నిరుద్యగ భృతి అందిస్తానని ప్రగల్భాలు పలికాడు. కాని కాంగ్రెస్ పాలితరాష్ట్రం చత్తీస్‌ఘడ్‌లో ఈనెల ఏప్రిల్1 నుండి 12వ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి నిరుద్యోగికి ప్రభుత్వము నెలకు రూ. 2500 అందించనున్నది. విశ్వసనీయతకు మారు పేరు కాంగ్రెస్ పార్టీ అని మరోసారి నిరూపితమైనది. మిగతా రాజకీయ పార్టీలాగా స్వార్ధ ప్రయోజనాల కోసం కాకుండా పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ప్రజలు గ్రహించాలన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



పట్టణ పరిధిలోని 17వ వార్డుల ఆర్జాలబావిలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి చూపును మెరుగుపర్చుకోవాలని కోరారు. సంపూర్ణ అంధత్వ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే కంటి వెలుగు పథకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, వైద్య సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# గుర్రంపోడు ఆత్మీయ సమ్మేళనం కోసం బయలుదేరిన మంచికంటి ప్రసాద్ యువసేన

గుర్రంపోడ్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:



మండల పరిధిలో గల పాల్వాయి గ్రామంలో నుండి గుర్రంపోడు మండలంలో జరిగే ఆత్మీయ సమ్మేళనం కోసం మంచికంటి ప్రసాదు ఆధ్వ ర్యంలో యువత భారీగా బైకు ర్యాలీతో ఆత్మీయ యువత భారీగా బైకు ర్యాలీతో ఆత్మీయ సమ్మేళనానికి చేరుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో యువత మరియు గ్రామ ప్రజలు తండోపతండాలుగా కోలాటాల బృందాలు సంస్కృతి కార్యక్రమాలు చేస్తూ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని మరియు ఎమ్మెల్యే భగత్ కుమార్‌ని బాణా సంచాలతో సభా ప్రాంగణానికి ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మంచికంటి ప్రసాదు, మాచిన కొండల్ రెడ్డి, రంగరాజు, వెంకటేశ్వర్లు, నడ్డి యాదగిరి, జోగు వెంకన్న, చిత్రాల రక్షిత్, గిరి మల్లిఖార్జునగౌడ్, కొండ్రపల్లిగిరి, గుర్రం సాయి, గిరి ఆంజ నేయులు, బొడ్డుపల్లితరుమలేష్, వెంకటాపురం, సైదులు, కొట్ట నరేష్, బుడిగ సురేష్, గిరి, శేఖర్, వెంకటాపురం, శ్రీను, బొడ్డుపల్లి సత్యనారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో యువకుడు మృతి

మునగాల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



విద్యుద్ఘాతంతో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మెండు సతీష్(30) గత 20 సంవత్సరాలుగడా నేలమర్రిలోని తన బాబాయ్ శ్రీనివాస్‌రెడ్డి వద్ద ఉంటున్నాడు. ఈ క్రమంలో సోమ వారం గ్రామానికి చెందిన గుడిపూడి శ్రీను వరి పొలం కోసేందుకు గాను వరి కోత యంత్రంపై డొంక దారిలో వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు వాహనం పై ఉన్న 11 కెవి విద్యుత్ వైరు మెడకు తగిలి విద్యుద్ఘాతానికి గురై గుడిపూడి శంకర్ పొలంలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తల్లి జయమ్మ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# పాలవ్యాన్ ఢీ కొని వ్యక్తి మృతి

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూరు మండలం అమ్మనబోలుకు చెందిన బిక్షపతి ఆదివారం సాయంత్రం వర్టూర్ నుండి అమ్మనబోలు భార్య సత్తెమ్మను సైకిల్‌పై తీసుకొని వస్తుండుగా మాటూర్ గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న మహీంద్రా ట్రక్(పాల వ్యాన్) టీఎస్ 05 యూసీ 7600 నెంబర్, డ్రైవర్ కృష్ణ నిర్లక్ష్యంగా నడిపి ఢీకొట్టగా బిక్షపతి, తన భార్య రోడ్‌పై పడడంతో బిక్షపతి తలకి బలమైన గాయం అయిందని గాంధీ హాస్పిటల్‌కి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో చనిపోయాడని, మృతుని కొడుకు వెంకటేష్ ఫిర్యాదు మేరుకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మోటకొండూర్ ఎస్సై మధుసూదన్ తెలిపారు.

# బూడిద భిక్షమయ్యకు మాతృవియోగం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

ఆలేరు మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకులు బూడిద భిక్షమయ్య తల్లి బూడిద సత్తమ్మ అస్వస్థతకు గురై సోమవారం మృతిచెందారు. ఈ సందర్భంగా ఆమె మృతికి స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, డీఎల్‌డీఏ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి మండల టీఆర్ఎస్ అధ్యక్షులు బీసు చంద్రగౌడ్, నాయకులు, యాస ఇంద్రారెడ్డి, కోరె భిక్షపతి, గడ్డమిది రమేష్‌గౌడ్, గడ్డం దశరథగౌడ్ సంతాపం ప్రకటించారు. ఆమె పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు.



## స్థానికులకే ఎమ్మెల్యే అవకాశం ఇవ్వాలి : పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు వేణు

**తిరుమలగిరి 03 ప్రభాతవార్త**



తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా స్థానికులకే ఎమ్మెల్యే అవకాశం ఇవ్వాలని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు బాషబోయిన వేణురాజు, సామాజిక ఉద్యమకారుడు పులిగిల్ల ప్రియాంకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానికులే ఎమ్మెల్యే అయితే ఇక్కడ ఉన్న వనరులను కాపాడుకుంటాడని చెప్పారు. రెండు పర్యాయాలు గెలిచిన గాదరి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో మూసీ పరివాహక ప్రాంతంలో బిక్కేరు వాగు నుండి 10 నుండి 15 వేల కోట్ల ఇసుక దోపిడి జరిగిందని సక్రమంగా ఇసుక వెళ్లినట్లయితే స్థానిక సంస్థలకు ప్రభుత్వ పరంగా వచ్చే 110 కోట్లు వస్తే నియోజకవర్గం ఎంతో అభివృద్ధి జరిగేదని చెప్పారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు లేవు, ఐదు లక్షలు ఇస్తామన్నారు. ఆ తర్వాత 3 లక్షలు అవి కూడా అతిగతి లేవన్నారు. మూడు లక్షలు ఇంటి ఏ మూలకు సరిపోతాయన్నారు. దళిత బందు సగం మాత్రమే దళితులకు అందాయని మిగతా సగం దళారులకు అందాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ ఉండాల్సి విద్యా సంస్థలు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్న ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. 2018లో కెసిఆర్ సమావేశంలో రుద్రమ చెరువును ఒకటిన్నర టిఎంసిల కెపాసిటితో వెంపటి చెరువును అర టిఎంసి కెపాసిటితో అభివృద్ధి చేస్తామని చెప్పి ఇప్పటి వరకు మంజూరు పనులు ప్రారంభం కాలే దన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో దోపిడి జరిగినట్లుగా నిరూపించడానికి మేము సిద్ధమని చెప్పారు. దోపిడి జరగకపోతే స్థానికేతరుల అనే సమస్య రాకూడదని చెప్పారు. అన్ని దోపిడికి గురవుతున్న సంద ర్భాలలోనే స్థానికుడైతే వనరులను కాపాడుకుంటూనే సమస్య ఉత్పన్న మవుతుందని చెప్పారు. స్థానికంగా ఉన్న ఇతర పార్టీల నాయ కులు ఎమ్మెల్యే దగ్గర ఎందుకు చేతులు కట్టుకోని నిలబడాలని స్థానిక నాయకులకు ఎందుకు కనబడడం లేదన్నారు. స్థానికులకు అవకాశం కల్పించాలనే ఆలోచన ఎందుకు రావడం లేదని వారు చెప్పారు. అన్ని పక్షాలు ఏకమై తుంగతుర్తి నియోజకవర్గ హక్కుల సాధన సమితిగా ఏర్పాటు చేసుకోని ముందు కెళ్తామని చెప్పారు. ఈ విలేకర్ల సమావేశంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, గణేష్, లక్ష్మన్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో క్రీడాకారులకు ఉచిత శిక్షణ

**తిరుమలగిరి 03 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని తొండ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఈ నెల 15న మండలస్థాయి క్రీడాకారులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఎన్‌విడి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ఇస్లావత్ నవీన్ తెలిపారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వాలీబాల్ క్రీడలకు అండర్-14 అండర్-17 కబడ్డీ క్రీడాకారులు అండర్-14, అండర్-17 మే నెలలో జరిగే క్యాంపులకు ఈ నెల 15న క్రీడాకారుల ఎంపిక నిర్వహించనున్నట్లు కావున గ్రామీణ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కిషోర బాలికలకు, తల్లులకు అవగాహన సదస్సు

**మోటకొండూర్ ప్రభాతవార్త:**



నేటి కిషోర బాలికలే రేపటి తల్లులు అని, కిషోర బాలికలకు చిరు ధాన్యాలు, తృణధాన్యాలు తినడం వల్ల పోషణం లోపానికి గురికాకుండా ఆరోగ్యంగా ఎదుగుతారని మోటకొండూర్ ఎంపీపీ పైల్ల ఇందిర సత్యనారాయణరెడ్డి, ఆలేరు ఐసీడిఎస్‌సిడిపిఓ చంద్రకళలు అన్నారు. వారు సోమవారం మండలంలోని చాడ అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ పక్వాడ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం అయ్యేవరకు 14 కేజీల బరువు పెరగాలని, గర్భిణీ స్త్రీకి హీమోగ్లోబిన్ 12 శాతం ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆకూకూరలు, కాయకూరలు, పండ్లు, పాలు ఎక్కువగా చిరు ధాన్యాలు తీసుకోవాలని తెలిపారు. ప్రసవం జరిగిన తర్వాత బిడ్డకు 1000 రోజులు గోల్డెన్ డేస్‌గా గుర్తించి మంచి పోషకాలను అందించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే సాధారణ కాల్పులు జరిగే విధంగా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తృణ ధాన్యాలు అంగన్వాడీ పోషక పదార్థాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. వెల్ బేబీ షో నిర్వహించి ఆరోగ్యంగా ఉన్న పిల్లలకు బహుమతులను ప్రధానం చేసి పలువురి గర్భిణీ స్త్రీలకి సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, ఎఎన్ఎం అరుణ, సర్పంచ్ మల్గ ఎట్టమ్మ, పల్లే దవఖాన వైద్యురాలు హారిక, అంగన్వాడీ టీచర్‌లు, ఆశా కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి వెల్ఫేర్ అసోషియేషన్ జిల్లా మహా సభల కరపత్రం ఆవిష్కరణ

**తిరుమలగిరి 03 ప్రభాతవార్త**



ఈ నెల 9న జిల్లా కేంద్రంలోని ఐఎంఏ ఫంక్షన్‌హాల్లో జరిగే ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోషియేషన్ జిల్లా 11వ మహా సభలను విజయవంతం చేయాలని కరపత్రాన్ని సోమవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పుష్పల లక్ష్మినర్సయ్య మాట్లాడుతూ జిల్లాలో జరిగే మహా సభలను ఆర్ఎంపి, పిఎంపిలు అధిక సంఖ్యలో తరలావచ్చి విజయవంతన చేయాలని తమ హక్కులను సాధించుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్, రహమతుల్లా, కోశాధికారి చంద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ డాంగ్రే, జేరిపోతుల లక్ష్మన్, రాజాబాబురెడ్డి, తిరుమలగిరి మండల అధ్యక్షులు రామచంద్రన్‌గౌడ్, రమేష్, శ్రీనివాస్, సుందర్, సోమనారాయణ, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

**తిరుమలగిరి 03 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాల్టీలోని మండల ప్రజా పరిషత్ కార్యా లయలంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మారయ్య, శిల్పిక, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**మున్సిపాల్టీ కార్యాలయంలో :**



తిరుమలగిరి మున్సిపాల్టీలోని మున్సిపాల్టీ కార్యాలయంలో కమిషనర్ దండు శ్రీను ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన రజక సంఘం నాయకులు

**తిరుమలగిరి 03 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాల్టీ కమిషనర్ దండు శ్రీనును రజక హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆమనగంటి సైదులు సోమవారం కలిసారు. తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో మంజూరైన దోబిఘాట్ విషయాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో కలెక్టర్ నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే శంకుస్థాపన చేసుకోవచ్చని చెప్పినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట పులిమామిడి నాగరాజు, మర్రిపెల్లి సైదులు, మహేష్, కృష్ణ, సోమయ్య, రామ్ తదితరులు ఉన్నారు.

## నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు అధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం

**నకిరేకల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**



మండల స్థాయి అధికారులు ఎవ్వరికి భయపడకుండా తమ విధులు నిర్వహించుకోవాలని నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు అన్నారు. నకిరేకల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల అధికారులు ఎవ్వరికి భయపడకుండా చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు 5ఏండ్ల వరకే ఉంటారని అధికారులు సర్వీస్ పూర్తయ్యే వరకు ప్రజా సేవలో ఉంటున్నందున ఎవ్వరికి భయపడకుండా పనిచేయాలన్నారు. ఐకేపి అధికారులు,సిబ్బంది రైతులు పోస్తున్న ధాన్యానికి స్థలాలు ఏర్పాటు చేయాలన్నారు. ఐకేపి సెంటర్ల నిర్వహణపై ప్రతి రోజు తాను పర్యవేక్షిస్తానని ధాన్యం కొనుగోలు విషయంలో ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదన్నారు. వేసవి కాలంలో గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామపంచాయితీ సిబ్బంది ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత నెల 31వతేదిన జరిగిన గ్రామ పంచాయితీ జాతీయ అవార్డు ప్రధానోత్స కార్యక్రమానికి అధికారులు తనను రమ్మని 10 నిమిషాలలోపే అధికారులు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రద్దు చేశారని తనకు ఫోన్ చేయడం బాధకరమన్నారు. సమావేశంలో ఎంపిడిఓ సునిత, కోఆప్షన్ మెంబర్ జాన్‌శాస్త్రి, మార్కెట్ కార్యదర్శి శ్రీనాద్‌రాజ్, ఎంపిఓ నాగలక్ష్మి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతి భవన నిర్మాణానికి శంకుస్థాపన

**తిరుమలగిరి 03 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని రాఘవపురం గ్రామంలో నూతన గ్రామ పంచాయతి భవన నిర్మాణానికి సర్పంచ్ మహేష్ సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 లక్షల రూపా యల వ్యయంతో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతి భవన నిర్మాణానికి మూడు గుంటల స్థలాన్ని కేతిరెడ్డి సౌందర్య రాఘవరెడ్డి స్మారకార్థం సత్య నారాయణరెడ్డి విరాళంగా ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రంగమ్మ, దాచేపల్లి వీరశేఖరయ్య, దొంగరి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**తిరుమలగిరి 03 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల బిక్కేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను సోమవారం సీజ్ చేశామని సిఐ రాజేష్ తెలిపారు. అనుమతుల్లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు తప్పవన్నారు. మూడసార్ల కన్నా ఎక్కువ సార్లు కేసులు నమోదతే పిడి యాక్ట నమోదవుతుందని ఆయన తెలిపారు. ఆయన వెంట ఏఎస్ఐ జగన్‌మోహన్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎన్నికల హామీలు అమలు చేయని కెసిఆర్: సీపీఐ

చిట్యాల రూరల్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)

గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సీఎం కెసిఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్‌కుమార్ విమర్శించారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో సోమవారం ఆ పార్టీ గ్రామశాఖ సమావేశాన్ని సీనియర్ నాయకుడు కేతరాజు అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ఎన్నికల్లో రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, లక్ష ఎకరాలకు సాగు నీరు, నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి వంటి హామీలను అమలు చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ ప్రశ్నాపత్రాలను అమ్ముకునే పబ్లిక్



సర్వీస్ కమీషన్‌ను పూర్తిగా ప్రభుత్వం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేదలకు భూములను, ఇంటి స్థలాలను పంపిణీ చేయాల్సిందిపోయి పట్టణాలు, నగరాల్లో ఉన్న ప్రభుత్వ భూములను విక్రయించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మండల పరిధిలోని పలు కాలుష్య కారక పరిశ్రమలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని ఆరోపించారు. సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్ మాట్లాడుతూ వెలిమినేడు పరిధిలోని హిండిస్ రసాయన పరిశ్రమలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో శాంతి సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం, రైతు సంఘం నాయకులు బొబ్బలి శంకర్‌రెడ్డి, బొడిగె బక్కశెట్టి, ఏర్పుల రాములు, గోపగోని శేఖర్, నమ్ముల బుచ్చయ్య, సీమ వెంకటేశం, రత్నం లింగస్వామి, గరిషె శంకరయ్య, జొన్న వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీకొని ఆయిల్ ట్యాంకర్ బోల్తా

చిట్యాల రూరల్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)



అతివేగంగా వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడిన ఘటన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని జాతీయ రహదారి పై సోమవారం చోటుచేసుకుంది. హైద్రాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న టిఎస్ 09సీసీ 1083 నెంబర్ గల ఆయిల్ ట్యాంకర్ అతివేగంగా వెళ్తూ ప్రమాదవశాత్తు డివైడర్‌ను ఢీకొట్టడంతో వాహనం అదుపు తప్పి అవతలివైపు రోడ్డుకు అడ్డుగా బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నార్కెట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు. ట్యాంకర్ రోడ్డుకు అడ్డంగా పడడంతో జాతీయ రహదారిపై కొద్దిసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. జీఎంఆర్ పెట్రోలింగ్ సిబ్బంది అక్కడకు చేరుకుని క్రేన్ సహాయంతో ట్యాంకర్‌ను పక్కకు తీసి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశారు.

## బండ కృష్ణయ్య మృతికి కాంగ్రెస్ నాయకుల సంతాపం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)

చిట్యాల మండలం ఏపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ కృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహులు గ్రామంలోని మృతుని నివాసానికి పార్టీ నాయకులతో కలిసి వెళ్లి పార్థీవదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణయ్య మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. కృష్ణయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



అందజేశారు. నివాళులర్పించిన వారిలో గ్రామశాఖ అధ్యక్షుడు సుర్వి లింగస్వామి, మాజీ సర్పంచ్ తాటి సరోజన రవీందర్, ఉపసర్పంచ్ సుర్వి లింగస్వామి, నాయకులు దుబ్బ కుమారస్వామి, తాటి లింగస్వామి, అంజయ్య, గోపాల్, జంగయ్య, ప్రమోద్, కృష్ణయ్య, సత్తయ్య, సోమలింగం, యూసుఫ్, సతీష్, నరేష్ తదితరులు ఉన్నారు.

## వినతిపత్రం అందజేత

చిట్యాల, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)



పట్టణంలో ఎవరైనా పేద, మధ్య తరగతి ప్రజలు చనిపోయిన సందర్భంలో అంత్యక్రియలు చేస్తున్న సమయంలో జరుగుతున్నటువంటి ఆర్థిక పరమైన ఇబ్బందుల గురించి మున్సిపల్ కమీషనర్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కమీషనర్ రామ్‌దుర్గారెడ్డిలకు సోమవారం వినతిపత్రం అందజేశారు. పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు అంత్యక్రియలకు సంబంధించి వారికి అందుబాటులో ఉండే విధంగా ఒక నిర్ణీతమైన మొత్తాన్ని నిర్ణయించి దానిని అమలుపరచాల్సిందిగా వినతిపత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి యువజన సంక్షేమ సంఘం నాయకులు బొబ్బిలి శివశంకరరెడ్డి, పాటి మాధవరెడ్డి, తోకల నరేందర్‌రెడ్డి, జమాన్ల శ్రీనివాస్‌రెడ్డి, గోధుమగడ్డ యాదిరెడ్డి, గోధుమగడ్డ బుచ్చిరెడ్డి, ముప్పా శ్రీనివాసరెడ్డి, వరకాంతం నరేందర్‌రెడ్డి, జగిని భిక్షం రెడ్డి, వరకాంతం భాస్కర్‌రెడ్డి, కొమిడాల మహేందర్‌రెడ్డి, ముప్పా కృష్టారెడ్డి, కంది మోహన్‌రెడ్డి, గోధుమగడ్డ మాధవరెడ్డిలు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి: సీపీఎం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు వడగండ్ల వానతో పంటలు నష్టపోయిన బాధిత రైతాంగానికి ప్రభుత్వం తగిన పరిహారం వెంటనే ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు, పెద్దకాపర్తి, గుండ్రాంపల్లి గ్రామాల్లో దెబ్బతిన్న వరి, నిమ్మ, బత్తాయి తోటలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పంట నష్టం అంచనా, పరిశీలించిన అధికారులు వద్ద గింజలు రాలిన రైతులకు పరిహారం రాదని చెప్పడంతో కలెక్టర్‌ను కలిసి విన్నవించినటుల తెలిపారు. వరి పంటకు ఎకరాకు రూ. 20 వేలు, నిమ్మ, బత్తాయి తోటలకు ఎకరాకు రూ. 35 వేలు చొప్పున పరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,



అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, జిల్లా నాయకులు ఆరూరి శ్రీను, నన్నూరి వెంకటరమణారెడ్డి, చాపల మారయ్య, నెల్లికంటి నర్సింహ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

చిట్యాల, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)



మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు శివనేనిగూడెంలో పలు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలో పూర్తి చేస్తామని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, కోఆప్షన్ మెంబర్ రుద్రవరం పద్మ యాదయ్య, నాయకులు బొబ్బిలి భిక్షంరెడ్డి, కన్నబోయిన శ్రీశైలం, జిట్ట చంద్రకాంత్, దాసరి నరసింహ, రాజిరెడ్డి, సత్తిరెడ్డి, కృష్ణ, గండమల్ల శంకర్, గోలి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్యకు ఘన నివాళులు

చిట్యాల రూరల్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, బట్టు ఐలేష్, ఏర్పుల పరమేష్, తాండూరు చంద్రం, కుక్కల మోహన్, కొసనం అశోక్, అద్దెల సుధీర్‌రెడ్డి, అమరోజు నవీన్, మదన్, జిట్టా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వినోద్‌కు నిత్యావసర సరుకులు అందజేత

చిట్యాల రూరల్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)



కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతున్న బాధితునికి సమిష్టి సేవా ఫౌండేషన్ బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన పగిళ్ల వినోద్‌కుమార్ గత కొన్నేళ్లుగా కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతున్నాడని, తెలుసుకున్న సమిష్టి ఫౌండేషన్ సభ్యులు సమకూర్చిన బియ్యం, 14 రకాల నిత్యావసర సరుకులను ఆ సంస్థ ప్రతినిధి మహేష్ సోమవారం బాధితుని కుటుంబానికి అందజేశారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

అనంతగిరి, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)

పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ తెలిపారు. మండల పరిధిలోని త్రిపురవరం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 109 మంది విద్యార్థులకు గాను తొలి రోజు జరిగిన తెలుగు పరీక్షకు 109 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# ప్రజలకు మేలు చేయటమే ప్రధాన ఆశయం

## - ఆత్మీయ సభలో ఎమ్మెల్యే శానంపూడి





మేళ్ళచెరువు ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో సోమవారం జరిగిన టిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సభలో హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, బడుగుల లింగయ్యయాదవ్, మెట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు మేలు చేయడమే ప్రధాన ఆశయంగా పని చేస్తున్నామని అన్నారు. మేళ్ళచెరువుమండలంలో గల 10,020 కుటుంబాలకు అనేక విధాలుగా మేలు చేస్తున్నామని వివరించారు. రైతుబంధు పథకంద్వారా 9,773 మంది రైతులకు ప్రతి సంవత్సరం సుమారు రూ.11 కోట్లు అందజేస్తున్నామని, మండలంలో అనారోగ్యంతో మృతిచెందిన 20 మంది రైతులకు రైతుబీమా ద్వారా కుటుంబానికి రూ.5లక్షల చొప్పున అందజేశా మని, మేళ్లచెరువు, కందిబండ, రామాపురం గ్రామాలలో రైతువేదిక భవనాలు నిర్మించామని, 24గంటలు కరెంట్ సరఫరా చేస్తున్నామని, వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, బోదకాలు, కిడ్నీ వ్యాధిగ్రస్థులకు మొత్తం



మీద మండలంలో 5,653 మందికి ప్రతినెల రూ.కోటి 20లక్షలు పెన్షన్లు ఇస్తున్నామని, కళా ్యణలక్ష్మి, షాదీముబారక్ పథ కం ద్వారా ఆడపిల్లల వివాహాలకు రూ.1 లక్ష 116ల చొప్పున 600కుటుంబాలకు అందజేశామని, దళితబంధు పథకం ద్వారా దళితులకు రూ.10 కోట్లు అందజేశామని, అంగన్‌వాడీ కేంద్రా లకు, గ్రామపంచాయితీలకు భవనములు నిర్మించామని, మన ఊరు, మన బడి పథకంలో పాఠశాలలన్నీ అభివృద్ధి చేస్తున్నామని, ఉచితవిద్య, ఉచితవైద ్యం, కెసిఆర్ కిట్లు, పోషకాహారములు, రైతులకు ధరణిపథకం, బతుకమ్మకు చీరెల పంపిణీ, దేవాలయాల అభివృద్ధి, లిఫ్టల అభివృద్ధి, అన్ని గ్రామాలలోని చెరువుల మరమ్మతులు, వ్య వసాయాభివృద్ధి, చెరువుల్లో చేపల పెంపకానికి ఉచితంగా చేపపిల్లల పంపిణీ, చేపల సంఘ సభ ్యలకు ఉచితంగా ద్విచక్ర వాహనములు, ప్రతి గ్రామపంచాయితీకి ట్రాక్టర్, ట్రాలీ, నీటి ట్యాంకర్ అందజేశామని, ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతివనం ఏర్పాటు, వైకుంఠదామాల నిర్మాణం చేయించామని, అన్ని గ్రామాలలో పురవీధులకు సిమెంట్ రోడ్లు వేయించామని, ఇంకా వివిధ ప్రభుత్వ ప్రజా స ంక్షేమ పథకాల గురించి సుదీర ్ఘంగా వివరించారు. ఈ సభలో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పందిళ్లపల్లి శంకరరెడ్డి, షేక్ ఇమ్రాన్, జానీ, సూరిశెట్టి బసవయ్య, బోగాల బాల వెంకటరెడ్డి, కొండారెడ్డి, ముడెం రామలింగారెడ్డి, బుస్సా లక్ష్మిశ్రీనివాసరావు, వర్రా వెంకటరెడి ్డ, బచ్చు శ్రీని వాసరెడ్డి, కమతం సత్యనారాయణ, జనిగి సైదులు, గురుస్వామి, చినపంగు అశోక్, పిండిగ రవి, బత్తుల నాగసాంబయ్య, కూన్‌రెడ్డి శ్రీనివాసరెడ్డి, కాకునూరు శంభిరెడ్డి, జల్లా నారాయణ, స్వాములయ్య, తునికిపాటి శ్రీనివాసా చారి, సీతారామయ్య, అవ్వారు రాజు, కర్నాటి, అన్నెం శంభిరెడ్డి, పసుపులేటి రాజా, బాబు, వెంకటరావు, సాతు లూరి సురేష్‌చౌదరి, మన్మధరావు, శ్రీను, రవీందర్, సట్టు వెంకటేశ్వర్లు, కాశ య్య, నర్సి ంహారావు, బేత కల్పన వీరనాగిరెడ్డి, భూక ్య పద్మసైదా, గొట్టెముక్కల సుమలత, భూక్యా రవినాయక్, కందుకూరు గురవయ్య, భూక్య భిక్షం, తుమ్మల అన్నపూర్ణ, బాదావత్ పోరి, బాణోతు లక్ష్మి, మైలా మల్లికార్జున్‌రావు, అమరనాయిని కొండల్‌రావు, బండి నవ్యతోపాటు పెద్ద సంఖ్యలో అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సుమారు 8వేల మం ది కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యకర్తలందరికీ భోజన సౌకర్యం కల్పించారు. మేళతాళములతో, భజన కోలాటములతో వేలాదిమంది కార్యకర్తలు పురవీధులలో రా ్యలీ నిర్వహించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

నేరేడుచర్లటౌన్ ఏప్రి.ల్ 3 ప్రభాతవార్త

10వ తరగతి పరీక్షలలో భాగంగా సోమవారం నేరేడుచర్లలో ప్రశాంతంగా ప్రారంభమైనాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం, ప్రగతి ఇంగ్లీష్ మీడియం స్కూళ్లలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 220మంది విదా ్యర్థులు, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియంలో 191, ప్ర గతి ఇంగ్లీష్ మీడియంలో 197 మంది విద్యార్థులకుగాను నూటికి నూరుశాతం హాజరైనట్లు మండల విద్యాధికారిపానుగోతు చత్రునాయక్ తెలిపారు. నేరేడుచర్ల మండలంలోని 14 పాఠశాలల నుండి 486మంది విద్యార్థులు, పాలకీడు మండలంలోని 5 పాఠశాలల నుండి 122 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. పరీక్షల అనంతరం జవాబు పత్రాలను



పోస్టాఫీస్‌లో పోస్టు చేసినట్లు చత్రునాయక్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు చేసినట్లు నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి

మఠంపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకు పోయేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గ్రామ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, ఎంపిపి ముడావత్ పార్వతి, జడ్పిటిసి జగన్‌నాయక్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో మంత్రి కెటిఆర్ సూచనల మేరకు హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు మఠంపల్లి క్లస్టర్‌లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంఛార్ ్జ గుండా బ్రహ్మారెడి ్డ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య అధ్యక్షతన ఆ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సన్నాహక సమావేశంజరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తునా ్నడని, రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగాపని చేస్తున్నాడని, అన్ని సామాజి క వర్గాలకు సమన్యాయం చేస్తూ పార్టీని ముందుకు తీసుకుపోతున్నారని, రానున్న ఎన్నికలలో మెజార్టీ స్థానాలలోగెలిపించే



దిశగా ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ముడావత్ కొండానాయక్, ధరావత్ నవీన్‌నాయక్, నలబోలు వెంకటరెడ్డి, నాగిరెడ్డి, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి





నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని ప్రభుత్వ భూములలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా దళిత బహుజన మహాసభ అధ్యక్షుడు బాలబోయిన వెంకట్‌యాదవ్, బహుజన కమ్యూనిస్ట్ పార్టీ సూర్యపేట జిల్లా కార్యదర్శి చామకూరి నర్స య్యలు డిమాండ్ చేశారు. సోమవారం నేరేడుచర్లలో ఇండ్ల స్థలాల కోసం నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన 35వ రోజు దీక్షలో పాల్గొని మాట్లాడుతూ నేరేడుచర్ల రెవిన్యూ పరిధిలోవివిధ సర్వేనెం.లలో 35 ఎకరాల భూమి అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. గత కొన్ని సంవత్స రాలుగా ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్న వారిపై అక్రమ కేసులకు గురిచేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో నిరుపేదలసంఘం నాయకులు వాసా పల్లయ ్య, సయ్యద్ హుస్సే న్, వాసా కరుణాకర్, తాళ్లూ రి రంగయ్య, కుమ్మరి లక్ష్మమ ్మ, తాళ్లూరి దుర్గమ్మ, ఉపేంద్ర, అలివేలు, సత్యమ్మ, సుజాత, షహనాజ్‌బేగం, కొ ప్పుల లక్ష్మమ్మ తదితరులు పాల్గొనా ్నరు.

## టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా మండవ వెంకటేశ్వర్లు నియామకం



హుజూర్‌నగర్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా మండవ వెంకటేశ్వర్లును నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్రఅధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండవ వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి ఎపుడు గుర్తింపు లభిస్తుందని, సామాన్య కార్యకర్తను గుర్తించి పెద్ద బాధ్యతను అప్పగించిన కాసాని జ్ఞానేశ్వర్‌కు కృతజ ్ఞతలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన నియో జకవర్గ, పార్లమెంట్, రాష్ట్ర నాయకులకు ఆయన అభినందనలు తెలియజేశారు.

## కళ్యాణోత్సవాలకు ముస్తాబైన మండపం

మఠంపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త



ఈనెల 6వ తేదీన జరగనున్న వేణుగోపాలస్వామి కళ్యాణోత్స వాలకు మండలకేంద్రంలోని ప్రాచీన ఆలయంగా పేరు గాంచిన వేణుగోపాలస్వామి దేవాలయం కళ్యాణోత ్స వాలకు ముస్తాబైంది. ఈనెల 6, 7 తేదీల్లో జరగనున్న ఈ ఉత్స వాలకు రానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు నిర్వాహకులు. స్వామివారి కళ్యాణం జరగనున్న కళ్యాణ మండపం, ఆలయ ముఖమండపం, ధ్వజ స్థంబానికి దాతల సహకారం తో రూ.1 లక్ష 50వేల ఖర్చుతో రంగులు వేయించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ ప్రధాన అర్చకులు అప్పలాచార్యులు మాట్లాడుతూ ఈనెల 6వ తేదీన జరగనున్న వేణుగోపాలస్వామి కళా ్యణానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని తరించాలని ఆయన కోరారు.

## ఫోటో టిఎంజి 01 మజ్జిగ పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

*శాలిగౌరారం 03 ప్రభాతవార్త*

మండుతున్న ఎండలకు ఉపశమనం కలిగేందుకు పదవ తరగతి వార్షిక పరీక్షలు రాసే 350 మంది విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చైత్ర ఫౌండేషన్ సహకారంతో ఎస్ఐ ఉప్పల సతీష్, చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగలి రామకృష్ణ పంపిణీ చేశారు.మండలంలోని శాలిగౌరారం జడ్పి స్కూల్, గీతాంజలి స్కూల్, మాదారంలోని జడ్పి స్కూల్ పదవ తరగతి సెంటర్లలోని విద్యార్థులకు, ఇన్విజిలేటర్లకు, పోలీస్ సిబ్బందికి, వైద్య సిబ్బందికి మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు పరీక్షల సమయంలో విద్యార్థులకు మజ్జిగను అందజేయడం అభినందనీయమన్నారు. క్లబ్ సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగలి రామకృష్ణ అన్నారు. ఆరు రోజుల పాటు పరీక్షలు ఉన్నన్ని రోజులు మజ్జిగను విద్యార్థులకు పంపిణీ చేస్తామని క్లబ్ అధ్యక్షులు బుడిగె శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మారోజు వెంకటచారి, సభ్యులు మారం వేణుగోపాల్‌రెడ్డి,



ఆకవరం అశోకచారి, చిర్రబోయిన శ్రీనివాస్, యారాల పద్మ, వావిలాల రామలింగయ్యశర్మ, వడ్లకొండ భిక్షం, బల్లెం ప్రణయ్ తరంగ్, విద్యా కమిటీ చైర్మెన్ అంబటి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేషరాజు, పల్లి వెంకన్న, మాజీ డైరెక్టర్ సుల్తాన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మేళ్ళచెరువులో రూ.6కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శానంపూడి




*మేళ్ళచెరువు ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం రూ.6 కోట్ల నిధులతో జరిగిన వివిధ అభివృద్ధి కార్య క్రమాలను హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడి ్డ ప్రారంభించారు. రూ.కోటి నిధులతో గ్రామ పంచాయితీ కార్యాలయ భవనం, ప్రధాన రహదారిలో సాగర్ కాలువలపై డబల్ బ్రిడ్జి ప్రారంభం, పురవీధుల సిమెంట్ రోడ్లు ప్రారం భం, పల్లె ప్రకృతి, మెగా పల్లె ప్రకృతివనం ప్రారంభం, రైతువేదిక భవనం ప్రారంభం, వైకుంఠదామ ంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభం, సెగ్రిగేషన్ షెడ్ల ప్రారంభం, ఇంకా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మేళ్ళచెరువును రాష్ట్రంలోనే గొప్పగా ఉండేవిధంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో బడుగు లింగయ్యయాదవ్, మెట్టు శ్రీనివాస్, పందిళ్లపల్లి శంకరరెడ్డి, షేక్ ఇమ్రాన్, బుస్సా లక్ష్మిశ్రీనివాసరావు, ఇర్లనారాయణరెడ్డి, కొట్టె పద ్మసైదేశ్వరరావు, చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, మహ్మద్ ఇసాక్‌హుస్సే న్, సోమిరెడ్డి మంగమ్మ, శివరాణి, పెదశంభయ్య, రామకృష్ణ, కామేశ్వరమ్మ, విజయకుమారి, సర్వయ ్య, శ్రీనివాసరెడ్డి, రాజేశ్వరి, రవి, శైలజ, సురేష్‌చౌదరి, నాగిరెడ్డి, ఉమ, వెంకటరమణ, రాజా, కళావతి, పద్మ, ఖాజాబి, బ్రహ్ ్మరెడ్డి,రాంబాబు, మల్లికార్జున్‌రావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావుతోపాటు అన్ని శాఖల అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, ఎంపిటిసిలు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, స్థానిక వార్డు సభ్యులు, గ్రామపెద్దలు, భారీ సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించాలి

*మేళ్ళచెరువు ఏప్రిల్ 3 ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల కురిసిన ఈదురు గాలులు, వర్ష భీభత్సం వలన నష్టపోయిన మొక్కజొన్న, జొన్న, వరి పైర్లను రైతుసంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. తదుపరి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30వేలు ఆర్థిక సహాయం అందజేయాలని కోరుతూ మండల వ్యవసాయాదికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాలలో వట్టెపు సైదులు, హుస్సే న్, కందుల సుందర మౌళీశ్వరరెడ్డి, భావన ఆదినారాయణ, సత్యనారాయణ, నర్సి ంహారావు, కొండలు, అర్జున్‌రావు, హనుమంతరావు, పూర్ణయ్యతోపాటు నష్టపోయిన రైతులు పాల్గొన్నారు.

## డీసీఎం ఢీకొని వ్యక్తి మృతి

*హాలియా, ప్రభాతవార్త,*



ఏప్రిల్ 3ః డీసీఎం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన హాలియా మున్సి పాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట శివారులో సోమవారం చోటు చేసుకుంది. హాలియా ఎస్.ఐ. క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం హాలియా మున్సి పాలిటీ అలీనగర్‌కు చెందిన ఎండీ మౌలానా(62) తన కొడుకు సర్వర్‌తో కలిసి ఇబ్రహీంపేట శివారులోని రోడ్డు పక్కన ఉన్న కౌలుకు తీసుకున్న పొలాన్ని కోయించడానికి బైక్‌పై ఉండి కోతమీషన్ వారికి ఫోన్ చేస్తున్న సమయంలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన డీసీఎం బైక్‌ను ఢీకొనడంతో మౌలానాకు తీవ్ర గాయాలుఅయ్యాయి. వెంటనే హాలియాలోని ప్రైవేటు అస్పత్రికి తరలించగా మౌలానా అప్పటికి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సాగర్ కమలా నెహ్రు అస్పత్రికి తరలించారు. మృతుని కుమారుడు సర్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. క్రాంతికుమార్ తెలిపారు.

## పిఏసిఎస్ పాలకవర్గం ఆధ్వర్యంలో మార్కెట్ చైర్‌పర్సన్‌కు సన్మానం

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మార్కెట్ కమిటి చైర్‌పర ్సన్‌గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన మున్సి పల్ చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మను సోమవారం హుజూర్‌నగర్ పిఏసిఎస్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా శాలువా, గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రబీ సీజన్‌లోధాన్యం కొనుగోలుకు సహకరించాలని రైతులకు, సహకార సంఘంకు పూర్తి స్థాయిలో మార్కెట్ ఉపయోగపడేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ కంచర్ల మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్స్ జక్కుల మల్లమ్మ,దేవరం మల్లీశ్వరి, కందుల పద్మ, కటారి శ్రీను, మీసాల శ్యామ్‌సుందర్, దుగ్గి బ్రహ్మం, రాయల వెంకటేశ్వర్లు, లచ్చిరాంనాయక్, గోసుల శ్రీను, సెక్రటరీ పులిచింతల నరేందర్‌రెడ్డి, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి

*నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త*



తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతిని సోమవారం నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మున్సి పాల్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార ్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది, మెప్మాసిబ్బంది పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు



*శాలిగౌరారం 03 ప్రభాతవార్త*

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని శ్రీ భక్తి భవనంలో మండలస్థాయిలో గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. గర్భిణీలకు చిరు ధాన్యాలపై అవగాహన కల్పించారు. మండలంలోని అంగనివాడి స్థాయిలో ఏడు నెలల నుండి ఆరు సంవత్స రాల పిల్లలలో ఆరోగ్యవంతమైన పిల్లలను ఎంపిక చేసి వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం సర్పంచ్ బట్ట హరిత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, భవాని, ఏపిఎం జానకి, హెల్త్ సిబ్బంది, గర్భిణీలు, అంగనివాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## అల్ ఇండియా సైనిక్ స్కూల్‌కి లక్ష్య విద్యార్థిని ఎంపిక

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 3ః*



జాతీయ స్థాయిలో జరిగే అల్ ఇండియా సైనిక్ స్కూల్ 6వ తరగతి ప్రవేశ పరీక్షలో హాలియాలోని లక్ష్య పాఠశాలకు చెందిన విద్యార్థిని చందా దివ్య శ్రీ అర్హత సాధించినట్లు పాఠశాల యజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచి అర్హత సాధించిన విద్యార్థిని విద్య శ్రీని పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు నర్వనేని సతీస్, నాగెండ్ల విజయభాస్కర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సి పాల్ అనుముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

## కొత్తపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 3ః*



అనుముల ప్రాజెక్టు పరిధిలోని కొత్తపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడాలో భాగంగా సోమవారం ఉప సర్పంచ్ రామాంజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నర్సి ంహారెడ్డి అధ్వర్యంవలో సామూహికత సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీవో గంధం పద్మావతి, సూపర్‌వైజర్ రమాదేవిలు గర్భవతులకు సామూహిక సీమంతాలను చేసి గర్భిణీలు రక్తహీనత లేకుండా చూసుకోవాలని, దానికి తగిన విధంగా మిల్లేట్స్ కూడా తీసుకోవాలని, ప్రతి నెల బరువు, హెల్త్ చెకప్ చేయించుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ బరువు తక్కువగా పుట్టకుండా, పోషకాహారము, పరిశుభ్రత, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే అహారము, తప్పకుండా ఐఎఫ్‌ఏ కాల్షియం టాబ్లెట్స్ తీసుకోవాలని సూచించారు. అదే విధంగా కిశోర బాలికలకు ల్యాబ్ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్‌ఎం పార్వతి రక్త నమూనా పరీక్షించి వారి యొక్క హెచ్‌పీ శాతం చూసి రక్తం తక్కువ ఉన్న వారికి ఐరన్ టాబ్లెట్స్ సిరఫ్స్ అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఝాన్సీ, టీచర్స్ సూర్యకాంతం, జ్యోతి, అశా రాజకుమారి అంగన్‌వాడీ టీచర్స్, గర్బవతులు, కిశోర బాలికలకు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ బాధ్యత స్థానిక అధికారులదే

### -మిర్యాలగూడ ఎంపిపి గార్లపాటి జ్యోతిలక్ష్మి



*మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

తెలంగాణకు హరితహారంలో భాగంగా వననర్సరీల ద్వారా పెంచుతున్న మొక్కల సంరక్షణ బాధ్యత పంచాయతీకార్యదర్శులు, ఫీల్డ్అసిస్టెంట్లు యిన స్థానిక అధికారులదేనని మిర్యాలగూడ ఎంపిడిఓ. గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని భగ్యాగోపసముద్రంతండా, జంకుతండా, చిలాపూరం గ్రామాల్లోని వననర్సరీలను పరిశీలించి నిర్వాహకులకు మొక్కల సంరక్షణపై పలు సూచనలు చేశారు. మొక్కల పెంపకంపై పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్అసిస్టెంటులు ప్రత్యేక శ్రద్ధతీసుకొని నాణ్యమైన మొక్కలను పెంచడంతో పాటు వాటికి ప్రతి రోజు నీళ్లు పెట్టడంతో పాటు షెడ్‌నెట్ సంరక్షణలో మొక్కలు ఎండిపోయకుండా చూడాలన్నారు. భగ్యాగోపసముద్రంతండాలో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆమె వెంట వీరారెడ్డి, పంచాయతీకార్యదర్శులు, ఫీల్డ్అసిస్టెంట్‌లున్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

*మఠంపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని బైపాస్‌రోడ్డు పక్కన కాలనీలో జిల్లా మినరల్ ఫండ్ నుండి మంజూరైన రూ.15 లక్షలతో 3 వీధులలో సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతో కృషి చేశామని, గ్రామంలో ప్రతి వీధిని సిసి రోడ్లుగా మార్చామని, మంచినీటి సౌకర్యం, డ్రైనేజీల ఏర్పాటుకు ఎన్నో నిధులు వెచ్చించి పనులు పూర్తి చేయడం జరిగిందని, బిఆర్ఎస్‌పార్టీకి ప్రజలు అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిటిసి బాణోతు సైదమ్మ, మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ఆంతోని, సాయిలు, రామచంద్రయ్య, రవీందర్, బాలకృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్థవంతమైన చర్చలకు సమావేశాలు వేదిక కావాలి

*త్రిపురారం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*



ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహించే మండల సర్వసభ్య సమావేశాలు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయ భాగస్వామ్యంతో అర్థవంతమైన చర్చలకు దోహదపడే వేదికలు ఉండాలని నిడమనూర్ ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వసమావేశానికి 22శాఖల అధికారుల అయాశాఖల నివేదికలతో హాజరుకావాల్సి ఉండగా కేవలం కొన్నిశాఖల నుండి మాత్రమే నివేదికలు అందడంతో వాటిపై చర్చలు అసంపూర్తిగా జరుగుతాయన్నారు. అందుకు మండల పరిషత్ అధికారులు చొరవ తీసుకొని అందరూ హాజరయ్యే విధంగా చూడాలన్నారు. మండలంలో నెలకొన్న విద్యుత్, తాగు నీరు తదితర సమస్యలపై అధికారులు అవసరమైన ప్రతిపాదనలు ఇస్తే స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్ సహకారంతో కృషి చేస్తానన్నారు. అనంతరం ఎంపిపి పాండమ్మ మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో మండలంలో తాగునీటి ఎద్దడి నివారణకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, మండలాభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. మిషన్‌భగీరథ నీరు మండలంలోని అన్నిగ్రామాలకు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎంపిడిఓ అలివేలుమంగమ్మ మాట్లాడుతూ పల్లెప్రగతి వనాల పనితీరు మెరుగ్గా ఉండాలని, అందుకు అయాశాఖల అధికారులు కృషి చేయాలన్నారు. వననర్సరీలలో మొక్కల పెంపుదలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, ఎంఇఓ దూపాటి బిక్షంరాజు, నాయబ్‌తహశీల్దార్ గాదె సైదులు, ఎఇలు రవీందర్‌రెడ్డి , మోహన్‌గాంధీ, వెంకట్‌రెడ్డి , ప్రవీణ్, శిరీష్‌కుమార్, వైద్యాధికారులు డాక్టర్ అర్.శంకర్, ప్రియాంక, మండల పశువైద్యాధికారి డాక్టర్ శశికళ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఫరీదాబేగం, నాగమణి విజయలక్ష్మి, ఎపిఎం అశోక్‌కుమార్, ఎపిఓ సూరానాయక్, వివిధశాఖల అధికారులు, పలువురు సర్పంచులు,


### -మిర్యాలగూడ ఎంపిపి గార్లపాటి జ్యోతిలక్ష్మి

*మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*





తెలంగాణకు హరితహారంలో భాగంగా వననర్సరీల ద్వారా పెంచుతున్న మొక్కల సంరక్షణ బాధ్యత పంచాయతీకార్యదర్శులు, ఫీల్డ్అసిస్టెంట్లు యిన స్థానిక అధికారులదేనని మిర్యాలగూడ ఎంపిడిఓ. గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని భగ్యాగోపసముద్రంతండా, జంకుతండా, చిలాపూరం గ్రామాల్లోని వననర్సరీలను పరిశీలించి నిర్వాహకులకు మొక్కల సంరక్షణపై పలు సూచనలు చేశారు. మొక్కల పెంపకంపై పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్అసిస్టెంటులు ప్రత్యేక శ్రద్ధతీసుకొని నాణ్యమైన మొక్కలను పెంచడంతో పాటు వాటికి ప్రతి రోజు నీళ్లు పెట్టడంతో పాటు షెడ్‌నెట్ సంరక్షణలో మొక్కలు ఎండిపోయకుండా చూడాలన్నారు. భగ్యాగోపసముద్రంతండాలో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆమె వెంట వీరారెడ్డి, పంచాయతీకార్యదర్శులు, ఫీల్డ్అసిస్టెంట్‌లున్నారు.


# ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన ట్రాక్టర్: ఒకరి మృతి

*త్రిపురారం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*



ద్విచక్రవాహనాన్ని ట్రాక్టర్ ఢీకొట్టిన సంఘటన మండలంలో చోటు సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. త్రిపురారం మండలం రాగడప గ్రామానికి చెందిన రేలా సైదయ్య తన తండ్రి నర్సింహ్మతో కలిసి మండలంలోని బెజ్జికల్ గ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా అడవిదేవులపల్లికు చెందిన ట్రాక్టర్ అజాగ్రత్తగా, అతివేగంగా డ్రైవర్ కటికర్ల శ్రీను నడపడంతో మాటూర్ శివారులోని దుబ్బతండా వద్ద ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో వాహనంపై వెళ్తున్న తండ్రి కొడుకులు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న హాలియా సిఐ గాంధీనాయక్, ఎస్ఐ సట్టు రామయ్యతో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులను మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో రేలా సైదయ్య(35) మృతిచెందినట్లు తెలిపారు. తీవ్రగాయాలపాలైన నర్సింహ్మను చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మృతుకి భార్య, కుమార్తె, కుమారుడులున్నారు. మృతుని భార్య అకిల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గుండు శోభన్‌బాబు తెలిపారు.

# అరోగ్య సూత్రాలు పాటించాలి

*అలగడప(మిర్యాలగూడఅర్బన్),ఏప్రిల్ 3 ప్రభాతవార్త*




గ్రామీణ ప్రాంత ప్రజలు పరిసరాల పరిశుభ్రతతో పాటు ఆరోగ్య సూత్రాలు పాటించాలని డాక్టర్ మోహిద్ సూచించారు. కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్-2 ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ మండలం అలగడపలో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో పలువురికి వైద్య ఆరోగ్య పరీక్షలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శుద్ధ జలాలు, వేడివేడి ఆహార పదార్థాలు తీసుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భిక్షమయ్య మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు 6రోజులుగా గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కల్పించిన అవగాహనతో గ్రామస్తులు చైతన్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జొన్నలగడ్డ నరేందర్‌రెడ్డి , అకాడమిక్ కో-ఆర్డినేటర్ టి.వెంకటరమణ, బి.రమేష్, హైమద్, ఒంకారమ్మ, గ్రామకార్యదర్శి పి.శ్రీకాంత్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల వినియోగం పెరగాలి: సిడిపిఓ మమత

*లక్ష్మీపురం(మిర్యాలగూడ రూరల్), ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ప్రజలందరు రసాయనిక ఎరువుల వినియోగంతో తయారయ్యే ఆహార ఉత్పత్తులను వినియోగించడంతో రోగాల బారిన పడుతున్నారని, వాటిని అధిగమించేందుకు చిరుధాన్యాల వినియోగం పెరగాలని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని లక్ష్మీపురంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించి గర్భిణీలు, బాలింతలు, కిశోరబాలికలు రక్తహీనతకు లోను కాకుండా బలవర్ధకమైన పోషక విలువలతో కూడిన చిరుధాన్యాలను అహారంగా తీసుకోవాలన్నారు. అనంతరం ప్రీస్కూల్ విద్యార్థులకు వెల్‌బేబీషో నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అలగడప వైద్యాధికారి మోయిద్, సర్పంచ్ పాతకోటి మంగమ్మ, ఎంపిటిసి అవుల రజితదేవేందర్‌రెడ్డి , ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి , అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రేవతి, మాధవి, రాధిక, పద్మ, లీలాకుమారి, పంచాయతీ కార్యదర్శి టంగుటూరి శ్రీను, అంగన్‌వాడీ టీచర్లు గీత, అనూష, వనజ, వైద్య, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లె మనుషులకు..పలకరింపులే బలగం

## క్షయ వ్యాధి నివారణపై ర్యాలీ

*యాద్గార్‌పల్లిమిర్యాలగూడరూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

తరగతి గది నుంచి ఊర్లకు చెందిన తమను ఆత్మీయంగా చేరదీసి..ఆదరించిన పల్లె మనుషుల జీవన విధానంలో..బంధువుల స్నేహితుల మధ్య పలకరింపే వారి బలగమని మరోసారి నిరూపితమైందని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులు అన్నారు. మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో కెఎన్ఎం డిగ్రీకళాశాల ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 చైర్మన్ బిక్షమయ్య అధ్యక్షతన సోమవారం సైబర్ నేరాలు, మూఢనమ్మకాలు, సాంఘీక దురాచారాలపై..ఆరోగ్య సంరక్షణపై ప్రదర్శనలు చేశారు. అదే విధంగా టిబి(క్షయ) నియంత్రణ చేపట్టాల్సిన చర్యలపై టిబి జిల్లా నియంత్రణ అధికారుల సహకారంతో గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, వాలంటీర్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ తరగతి నుంచి సామాన్యులకు సంతృప్తికరమైన జీవనం ఎలా అందించాలన్నది ఆలోచించాలన్నారు. ఆఫీసర్లుగా, వ్యాపారులుగా ఏ రంగంలో స్థిరపడిన పల్లెల్లో ఆధునిక వసతుల కల్పనకు ముందు రావాలన్నారు.



ఎన్ఎస్ఎస్ శిబిరాలు ఆలోచన తీరును సేవా మార్గం వైపు మారేప్రస్థానమని విద్యార్థులన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుండిగాల యాదమ్మశ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నరసింగ్ కోటయ్య, ఎంపిటిసి వెంకటమ్మ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వెంకయ్య, నాగిరెడ్డి, కిశోర్, కవిత, మంగమ్మ, రాణి, లక్ష్మి, శశికళ తదితరులు పాల్గొన్నారు

# దేవాలయంలో ఆరాధన, దివ్యప్రబంధ పారాయణం

*హుజూర్‌నగర్‌రూరల్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామిదేవాలయంలో సోమవారం తిరుకళ్యాణ అధ్యయన ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా రెండవరోజు స్వామివారికి, అమ్మవారికి ఆరాధన, ఉదయం దివ్యప్రబంధ పారాయణం, ఆరగింపు, మంగళశాసనం, తదుపరి తీర్థప్రసాదగోష్టి,సాయంత్రం దివ్యప్రబంధ పారాయణం, స్వామివారిని, అమ్మవారిని ఆళ్వారాదులను దేవాలయం చుట్టు ప్రదక్షణ తదనంతరం కొలారి ప్రవేశం, ప్రబంధ సేవాకాలపారాయణం జరిగింది. ఆరగింపు, మంగళశాసనం, తీర్థప్రసాద వినియోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ గందు సైదులు, ధర్మకర్తల మండలి సభ్యులు, బండ్ల పవన్‌కుమార్, ఆకుల గురవయ్య, గువ్వల రామకృష్ణ, ప్రార్ధనబోయిన మట్టపల్లి, సురభి కుశేలు, నందిగామ అంజమ్మ, ముదుంబై శ్రీనివాసాచార్యులు, సింగారాచార్యులు,



శేషాచార్యులు, అనంతాచార్యులు, ఆలయ అర్చకులు మనోహరాచార్యులు, హరీశ్‌కుమారాచార్యులు,కొత్త కళావతి, యరగాని పూర్ణ, గూడెపు నాగలింగం, వీరబాబు, ఆలయ సిబ్బంది జి.గోవిందరెడ్డి, వై.కిరణ్‌గౌడ్, వై.రమేష్, వై.ఉపేందర్ తదితర సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఇడికుడ చిదానందంకు డాక్టరేట్

*చండూరు,3ఎప్రిల్,ప్రభాతవార్త :*

చండూరు మున్సిపాలిటి పరిధిలోని అంగడిపేటకు చెందిన ఇడికుడ చిదానందం ఉస్మానియా యూనివర్సిటీనుండి డాక్టరేట్ పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో పెన్నా శివరామకృష్ణ సాహితనయం సమగ్ర అధ్యయనం అనే అంశంమీద పర్యవేక్షకుల ఆచార్యులు డా.ఎస్. రఘు ఆధ్వరనయంలో ఇడికుడ చిదానందం పరిశోధనకు యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ ప్రకటించారు. ప్రస్తుతం ఈయన రంగారెడ్డి జిల్లా మంచాల మండలం తిప్పాయిగూడ ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు భాషోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. కవిగా కవిమిత్ర, విశ్వకర్మ విభూషన్ పురస్కారాలు అందుకున్నారు. అంతేకాకుండా ఉపాధ్యాయ వృత్తిలో వీరి సేవలకు గాను తాను ప్రస్తుతం పనిచేస్తున్న జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. అదేవిదంగా వారి పలు పరిశోధనాత్మక సాహిత్య రచనలు పత్రికలలో ప్రచురితం అయ్యాయి. జాతీయ అంతర్జాతీయ సదస్సులలో పాల్గొన్నారు. పోటీ పరీక్షలకు చెందిన తెలుగు, తెలంగాణ సాహిత్య నందనం అనే యుట్యూబ్ ఛానల్ ద్వారా విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు.తనను ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు, మిత్రులకు, ఉపాధ్యాయులకు, ఆచార్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఇంటిపన్నుపై రాయితి

*చండూరు,3ఎప్రిల్,ప్రభాతవార్త :*

చండూరు మున్సిపాలిటీలో ప్రజలు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబందించి ఆస్థిపన్ను ముందస్తుగా చెల్లిస్తే మున్సిపల్ చట్టం 2019సెక్షన్ 100(1) ప్రకారం 5శాతం రాయితి లభిస్తుందని చండూరు మున్సిపల్ కమీషనర్ ఎండి.ఖాజా మొయినొద్దీన్ తెలిపారు.ఈ నెల 30లోపు ఆస్థిపన్ను చెల్లించినవారికి రాయితీ వర్తిస్తుందని,చండూరు మున్సిపాలిటీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## కంటివెలుగు దేశానికే వెలుగు

## ....లలితాబాయ్ మోహన్

*చింతపల్లి,3ఎప్రిల్,ప్రభాతవార్త :*



తెలంగాణ కంటివెలుగు దేశానికే వెలుగు అని విజమూరు గ్రామ సర్పంచ్ దండేటికార్ లలితాబాయ్ మోహన్ అన్నారు.సోమవారం చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడుతూ భౌతికంగా చూపు కోల్పోయినవారికి తిరిగి చూపు ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటివెలుగు అని అన్నారు.మానవ శరీరంలో అన్నిటికంటే ప్రధానమని తెలిసికూడా కంటిచూపు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ శాశ్వతంగా చూపు కోల్పోతున్న లక్షలాదిమందిని చైతన్య పరిచి ఆదుకునేందుకు ముఖ్య మంత్రి కెసిఆర్ ఆలోచననుండి పుట్టిందే కంటి వెలుగు కార్యక్రమం అని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన కంటివెలుగు ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. చాలామంది తమకు చూపు తక్కువైందని తెలిసికూడా ఆసుపత్రికి వెళ్లడానికి నిర్లక్ష్యం వహిస్తున్నారని ,వారికోసమే కెసిఆర్ నేరుగా గ్రామాల్లో శిభిరాలు ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిమ్మ శివకుమార్, ఆప్తోమెజిస్టు ఆరోగ్యయా, సునీత, జ్యోతి, జనార్ధన్ , బాలు, ఆశావర్కర్లు ఆరెకంటి యాదమ్మ, బినమోని నవ్య,గ్రామ పంచాయితీ కార్యదర్శి రమేష్, వార్డు మెంబర్ ఆరెకంటి యాచారం ఇందిరమ్మ, గ్రామ ప్రజలు , బిఆర్ఎస్ పార్టీ నాయకులు , బిఆర్ఎస్వీ విద్యార్థివిభాగం చింతపల్లి మండల అధ్యక్షులు ఆరెకంటి మురళి దండేటికార్ నర్సింగ్ ,బినమోని వెంకటేష్, కంటాల శ్రీనివాస్, బిడిదొడ్డి పెద్ద కృష్ణ,యాచారం సత్యనారాయణ, సీత,శివ, తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలు ప్రారంభం

*త్రిపురారం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

మండలంలోని ఆదర్శపాఠశాల, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఆదర్శ పాఠశాలలో (29078) పరీక్ష కేంద్రంలో 167 మంది విద్యార్థులకు గాను 167, త్రిపురారం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో (29077) పరీక్షలో 200మంది విద్యార్థులకు గాను 199మంది విద్యార్థులు తెలుగు ప్రథమ పేపర్ పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. చీఫ్‌సూపరింటెండెంట్లు కర్నాటి వెంకటేశ్వర్లు, బి.లక్ష్మణ్‌నాయక్, డిపార్ట్ మెంట్ అధికారులు భీమా, ఇంజమూరి కాటయ్యల అధ్వర్యంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూసిన ఏర్పాట్లలో పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు.

## సత్యసాయి సేవలు స్ఫూర్తిదాయకం: మున్సిపల్ చైర్మన్ భార్గవ్

*మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*



సత్యసాయి సేవాసమితి సేవలు స్ఫూర్తిదాయకమని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. సోమవారం ఆర్టీసి బస్టాండ్ అవరణలో సత్యసాయి సేవా సమితి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిపో మేనేజర్ పాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ డిపో అవరణలో ఆర్టీసి ప్రయాణికులకు గత 30 సంవత్సరాలుగా ఉచిత తాగునీరు పంపిణీ చేస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులను అభినందించారు. వేసవి ఎండల నుంచి ఉపశమనం కలిగించేందుకు ఏర్పాటు చేసిన సౌకర్యాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అధికారిణి సంధ్యారాణి, ఎంఎస్ యాదగిరి, చలివేంద్రం నిర్వాహకులు, సత్యసాయి కన్వీనర్ చిల్లంచర్ల ఆదినారాయణ, భజనమండలి మహిళా విభాగం అధ్యక్షురాలు అభ్యుదయ, శ్రీధర్, సత్యసేవా సమితి సభ్యులు రేవతి, శ్రీనివాస్‌గుప్త, మురళి, గుగులోతు బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి

*మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

ఆర్టీసి బస్టాండ్‌లో సోమవారం ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. బస్టాండ్ ప్రయాణికుల కుర్చీలో కదలకుండా ఉన్న స్థితిలో ఓ వృద్దుడిని తోటి ప్రయాణికులు గుర్తించారు. డిపో సిబ్బందికి సమాచారం ఇవ్వగా ప్రయాణికుడి వివరాలు సేకరిస్తున్నారు. వడదెబ్బకు గురై లేదా గుండెపోటుకు గురై వృద్దుడు మరణించినట్లు భావిస్తున్నారు. మృతుడి వయసు సుమారు 70ఏళ్లు ఉంటుందని ఈ మేరకు టూటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

*మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. పట్టణ పరిధిలో మొత్తం 12 పరీక్షా కేంద్రాల్లో 2483 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. కాగా మొదటి రోజు పరీక్షకు 2475మంది విద్యార్థులు హాజరు కాగా 8మంది గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను ప్లయింగ్‌స్క్వాడ్ అరుధంతి బృందంతో కలిసి తనిఖీ చేసినట్లు మండల విద్యాధికారి బాలాజీనాయక్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు పకడ్బందిగా ఏర్పాట్లు చేసిన తనిఖీ సిబ్బందికి సైతం సెల్‌ఫోన్లు అనుమతులు లేవని ఎంఇఓ పేర్కొన్నారు.

# కృష్ణానదిలో తెలంగాణ నీటివాటా తేల్చాలి

## కృష్ణానదిలో తెలంగాణ నీటివాటా తేల్చాలి

*చండూరు,3ఎప్రిల్,ప్రభాతవార్త :*

కేంద్రంలోఅధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కృష్ణానది జలాలపై తెలంగాణకు వచ్చేవాటాను తేల్చకుండా కాలయాపన చేస్తూ, తెలంగాణ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేస్తుందని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆరోపించారు. సోమవారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాదగోని నరసింహ భవన్‌లో జరిగిన మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణలో కృష్ణానది పరివాహక ప్రాంతం 70శాతం ఉన్న తెలంగాణకు దక్కవలసిన జలాలు మాత్రం దక్కడం లేదని అన్నారు. నది పక్కనే ఉన్న మహబూబ్ నగర్ , నల్లగొండ జిల్లాలకు త్రాగు,సాగునీరు అందక కరువుకాటకాలతో అల్లాడిపోతుందని అన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ,కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఈ నెల14 నుండి సిపిఐ ఆదర్వయంలో జిల్లావ్యాప్తంగా పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. పాదయాత్ర విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నక్కలగండి ప్రాజెక్టు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి



కెసిఆర్ ఇచ్చిన హామిలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బండమీది వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్,కౌన్సిల్ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, మండల కార్యవర్గ సభ్యులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, తిప్పర్తి రాములు, దోటి వెంకన్న, బరిగల వెంకటేష్, జెల్లా శ్రీను, గంట రమేష్,సిహెచ్ ఊశయ్య, పల్లె నరసింహ, శ్రీను, పరమేష్,సంజీవ, పల్లె శంకరయ్య, దోటి యాదయ్య, శివలింగం,కట్ట వెంకన్న, దశరథ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాటస్ఫూర్తి దొడ్డి కొమరయ్య

*పెద్దవూర, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*

తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో అసువులు బాసి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి దీశాలి త్యాగశీలి దొడ్డి కొమరయ్య అని ఆయన త్యాగం మరవలేనిదని బిసి యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులుయాదవ్ కొనియాడారు. పెద్దవూర మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య 86జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి రైతాంగ పోరాటంలో దేశముఖ్ దొరలు, పటేండ్ల కసాయి తూటాలకు చిన్న వయస్సులోనే అమరడైనాడని ఆయన అమరత్వమే తెలంగాణ పోరాటం తీవ్ర రూపు దాల్చిందని అన్నారు. జనగామ జిల్లాకు దొడ్డి కొమరయ్య గారి పెరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మోర




మదుయా దవ్, ఘనపురం శంకర్, మేకల శివయాదవ్, బెజవాడ అనిల్‌గౌడ్, కాంచాని సైదులుయాదవ్, గణేష్, మాల మహానాడు నాయకులు భూతం అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

*పెద్దవూర, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*

పెద్దవూర మండల కేంద్రంలో 5వ తేదీన ఉదయం 9.30నిమిషాలకు రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్‌లో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పక్షపాతి, నాగార్జునసాగర్ అభివృద్ధి ప్రదాత, యంగ్ అండ్ డైనమిక్ నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంకు పెద్దవూర మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో సన్నాహక సమావేశంలో పెద్దవూర మండల జడ్పీటిసి అబ్బిడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర మండల పిఏసిఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, పెద్దవూర మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జటావత్ రవినాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందారెడ్డి, మునిరెడ్డి, అబ్బాస్, రామలింగయ్య, పొదిళ్ల శ్రీను, శివాజీనాయక్, కిషన్‌నాయక్ మెండె సైదులు, బాలయ్య,



మల్లికార్జున్, సతీష్, మోహన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, రామస్వామి, శంకర్, ఇతర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమురయ్య జయంతి వేడుకలు

*చౌటుప్పల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

కెతెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బండమీది మల్లేశం, పోలోజు శ్రీధర్‌బాబు,



నాయకులు బత్తుల స్వామి, మేనేజర్ వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు. కురుమ సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో చిన్నం బాలరాజు, బండారు నర్సింహ, అడిగె లింగస్వామి, నారి బాలరాజు, చలమందరాజు, రాజేష్, లింగస్వామి, శివశంకర్, బాలక్రిష్ణ, భిక్షమాచారి, ఎట్టయ్య తదితరులున్నారు.అదే విధంగా చిన్నకొండూరు రోడ్డు చౌరస్తాలో నిర్వహించిన కొమురయ్య జయంతి వేడుకలోల మున్సిపల్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, దండ అరుణ్‌కుమార్, గోశిక స్వామి, బత్తుల దాసు, బావాండ్లపల్లి స్వామి, బొడ్డు అంజిరెడ్డి, దాడి సురేందర్‌రెడ్డి, దేవ రాజు, చింతకింది పాండు, గుర్రం నర్సింహ తదితరులున్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఎస్సెస్సీ వార్షిక పరీక్షలు

*చౌటుప్పల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండంలో సోమవారం నిర్వహించిన 10వ తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయి. మొదటి రోజు తెలుగు



మొదటి పేపర్‌కు గాను 1220 మందికి గాను నలుగురు గైర్హాజర్ కాగా, 1216 మంది హాజరైనట్లు ఇంచార్జి ఎఇఒ పాల్వాయి నాగవర్ధన్‌రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ జెడ్పీ ఉన్నత పాఠశాలను ఫ్లహింగ్ స్క్వాడ్ జోసెఫ్ సందర్శించి పరిశీలించారు. మండలంలో మొత్తం 7 సెంటర్లను ఏర్పాటు చేసి ప్రతి సెంటర్‌లో విద్యార్థులకు మౌళిక సదుపాయాలను కల్పించినట్లు ఆయన తెలిపారు. సంస్థాన్‌నారాయణపురంలో..నారాయణపురం మండలంలో 10వ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంగా నిర్వహించారు.మొత్తం 459 మందికి నూరు శాతం హాజరయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. పరీక్షా కేంద్రనాల వద్ద 144 సెక్షన్ విధించారు.

## చిరుధాన్యాలపై అవగాహన

*చండూరు,3ఎప్రిల్,ప్రభాతవార్త :*



చండూరు మండల పరిధిలోని ఉడతలపల్లి గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో సోమవారం చిరుధాన్యాలతో చేసి ఆహారంపై బాలింతలు,గర్భిణిలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత అవగాహన కలిగించారు.చిరుధాన్యాలైన రాగులు, కొర్రలు, పెసలుతో పాటు పాలు,పండ్లు, ఆకుకూరలు,గుడ్డు ఆహారంలో భాగంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొరిమి అలివేలు, ఓంకారం, అంగన్వాడి టీచర్‌లు శారద ,శైలజలు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*పెద్దవూర, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరి మదుసూదన్‌రావు(46) వృత్తి వ్యాపారం, జానపాడు గ్రామం, పిడుగురాళ్ల మండలం, పల్నాడు జిల్లాకు చెందిన అతను వ్యాపార రీత్యా కల్వకుర్తి నుండి



మిర్యాలగూడకు కారులో వస్తుండగా అర్ధరాత్రి సమయంలో పెద్దవూర మండలంలోని పిన్నవూర గ్రామ శివారులోకి వచ్చే సరికి అదే సమయంలో ఎదరుగా వెళ్లుతున్న ఆర్టీసి బస్సు మల్లేపల్లి వైపు వెళ్తు మదుసూదన్‌రావును కారు ఢీకొట్టడంతో మదుసూదన్‌రావు అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుడి భార్య హిమబిందు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పరమేష్ తెలిపారు.

## మొదటి రోజు ప్రశాంతంగా పది పరీక్షలు

*పెద్దవూర, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*

10వ తరగతి మొదటి రోజున తెలుగు పరీక్షకు హాజరైన విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూర 240/240, ఆశ్రమ పాఠశాల 149/150 సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల హిల్‌కాలనీ, నాగార్జునసాగర్ 189/190, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిల్‌కాలనీ 155/155 సోమవారం పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ సా ్వడ్ రామచంద్రయ్య సందర్శించడం జరిగింది. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని మండల విద్యాధికారి బాలునాయక్ తెలిపారు.

## రక్తదానం మహాదానం : సిఐ మల్లికార్జున్‌రెడ్డి

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

యువత సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, రక్తదానం మహాదానం అని పోలీస్ ఇన్స్‌పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్‌లో ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో నివ్య హాస్పత్రి సహకారంతో తోర్పునూరి నర్సింహాగౌడ్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వరల్డ్ బ్లడ్ డోనార్ డా॥సంపత్‌కుమార్, జబర్ధస్త్ ప్రేమ్ వాసు వన్స్ మోర్, వేణు తదితరులు పాల్గొన్నారు. సేవా ట్రస్టు చైర్మన్ బోదుల మురళి ఆద్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరంలో వంద మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్, భరత్, రీజ్వా, మున్నా, శ్రీకాంత్‌రెడ్డి, శివ, శ్రీకాంత్, సుదీర్, సుభాష్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ అంటే ప్రజలకు బరోసా

*బీబీనగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

బీఈనగర్ మండలం జంపల్లి గ్రాంలో పులిచింతతండాకి చెందిన డి.రాజుకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో సిఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు అయిన రూ.3.60లక్షల చెక్కును బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



గోళి పింగల్‌రెడ్డి సోమవారం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అంటేనే ప్రజలకు బరోసా, రక్షణ, సంక్షేమం అన్న నమ్మకం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, ఎంపిటిసి ముడావత్ వాణీ వీరు నాయక్, సర్పంచు దంతూరి బాలరాజు, నారగోని మహేష్, వెంకట్, లాలా నాయక్, వేణు, గోపితదితరులున్నారు.

# ఆదానీని కాపాడాలనే లక్ష్యంతో నరేంద్రమోడి

**- బిజెపి పాలనలో పార్లమెంట్ వ్యవస్థ అనిచివేయబడింది**

**- ఆర్థిక సంబందాలు బయటపెట్టినందుకు రాహుల్‌పై వేటు**

**- టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్**

చొప్పదండి ప్రభాతవార్త:

ఆదానీని కాపాడాలనే లక్ష్యంతోనే ప్రధానమంత్రి నరేంద్రమోడి ఉన్నారని బిజెపి పాలనలో పార్లమెంట్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారై అనిచివేయబడిందని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మండలశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్‌ల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్‌గాంధీ ఆర్థిక సంబంధాలను బయట పెట్టినందుకే ఆయనపై వేటు బిజెపి వేసిందని ఆరోపించారు. దానిని ఉపసంహరించుకోకుంటే ఆందోళన చెస్తామని హెచ్చరించారు. రాజ్యాంగ వ్యవస్థలో ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలచేత ఎన్నుకోబడిన పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ అని దేశంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించినందుకే ఇలాంటి నిర్ణయం



తీసుకోవడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ పురం రాజేశం, నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, కొత్తూరి మహేష్, మునిగాల రాజేందర్, గోల్లె సంపత్, పెద్ది రాజేందర్, ఈర్ల స్వామి, భీమయ్య, జాడి రాజు, సంబోజి సునిల్, నిజానపురం చందు, నల్లాల అఖిల్, దుర్గం చరణ్‌తేజ్, బండారి రాజేష్, బత్తిని తిరుపతిగౌడ్, తదితరులు పాల్గోన్నారు.

# లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా మహేశుని మల్లేశం

చొప్పదండి ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా చొప్పదండి పట్టణానికి చెందిన మహేశుని మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సభ్యులందరూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా దూస రాము, కోశాధికారిగా రాజేష్‌పవార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చొప్పదండి అధ్యక్షులు నలుమాచు సుధాకర్, కార్యదర్శి గొల్లపల్లి నరేష్, కోశాధికారి పెద్ది మురళికృష్ణ, మోర భద్రేశం, కొల్లూరి ఆనందం, వల్లాలక్రిష్ణహరి, పెద్ది లక్ష్మీకాంతం, కొల్లూరి జితేందర్, తొడుపునూరి లక్ష్మయ్య, బత్తుల భూమయ్య, కొల్లూరిఆంజనేయులు, తదితరులు పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ హామీలు నీటి మూటలేనా.

రామడుగు ప్రభాతవార్త:



ఆకాల వర్షాల మూలంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరానికి 10000 రూపాయలు మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ మాటలు నీటి మూటలేనా అని యువజన కాంగ్రెస్ పార్లమెంటరీ మాజీ అధ్యక్షులు నాగి శేఖర్ ప్రశ్నించారు. పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నాగిశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో రైతులు బస్టాండ్ నుంచి పోచమ్మచౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిశేఖర్ మాట్లాడుతూ మండలంలోవడగండ్ల వర్షాల మూలంగా అపార పంట నష్టం జరిగిందని స్వయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పలు గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటన చెసినప్పటికి వ్యవసాయ శాఖ అధికారులు నిబంధనల పేరుతోపంటలు దెబ్బతిన్న రైతుల పేర్లను పరిహారపు జాబితాలో చేర్చుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్టం జరిగిన 18 రోజుల తర్వాత అధికారులు సర్వే చేస్తే ఏం కనబడుతోందని అప్పటికే రైతులు పొలం ఎదుగుదల కోసం తగిన పురుగు మందులు ఎరువులు వేసుకుంటారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎలాంటి అంక్షలు లేకుండా ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని లేని పక్షంలో రైతుల మద్దతు కూడగట్టి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. రైతులు రాస్తారోకో చేస్తున్న సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వారికి నచ్చచెప్పి ఆందోళన విరమింపజేశారు. అనంతరం రైతులు తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో రైతులు అనుపురం తిరుపతి, పల్నాటి చంద్రయ్య, గంటె మునిందర్, మ్యాదారం బ్రహ్మం, బొమ్మరవేణి బుచ్చయ్య, బాపురాజు, పిండి శ్రీనివాస్‌రెడ్డి, కోన్నా లక్ష్మారెడ్డి, మనోజ్, రాయనర్సు, తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణ సాయుధత పోరాటంలో దొడ్డి కొమురయ్య కీలక పాత్ర

రామడుగు ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య కీలక పాత్ర పోషించి తెలంగాణ భగత్ సింగ్‌గా పేరొందారని ప్రాథమిక గొర్రె కాపారుల సహకార సంఘం అధ్యక్షులు ముత్త నరేష్ అన్నారు. సోమవారం గోపాల్‌రావుపేట గ్రామంలో దొడ్డి కొమురయ్య 96వ జయంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు.ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు యువకులు పాల్గోన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని కొనసాగించాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని కొనసాగించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతుత్సవంలో స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి, దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ ప్రాంతంలోని మహనీయులను స్మరించుకుంటూ ప్రభుత్వం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తుందని, దొడ్డి కొమురయ్య స్ఫూర్తి ప్రతీ ఒక్కరికి తెలియాలని, మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయించిందని, ఈ స్ఫూర్తిని మనమంతా కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయ సిబ్బంది, వసతి గృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది, గొల్ల కురుమలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయం

చందుర్తి, ప్రభాతవార్త :

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని మండల కుర్మ సంఘం అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొల్ల కురుమ జాతికి గుర్తింపు లభించిందన్నారు.

## పది విద్యార్థులకు ఆటో సౌకర్యం కల్పించిన సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని రాగంపేట ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే పదవ తరగతి విద్యార్థులు చొప్పదండి పట్టణంలోని పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యేందుకు ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి ఆటో సౌకర్యాన్ని కల్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. విద్యార్థులు చొప్పదండికి వెళ్లేందుకు రాగంపేట నుండి సమయానికి బస్సు సౌకర్యం లేదని తన గ్రామంలోని విద్యార్థులు విద్యారంగంలో ఉన్నతులుగా ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా పచ్చజెండా ఊపి ఆటోను ప్రారంభించారు. విద్యార్థులందరూ ఉత్తీర్ణతను సాధించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సింగాసాని కనుకయ్య, ఎరుకల తిరుపతి గౌడ్, దీకొండ గంగయ్య, భూతగడ్డల ఒడేలు తదితరులు పాల్గోన్నారు.

## పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్య తెలంగాణ సాధ్యం

**- ఎంపిపి చిలుక రవీందర్**

చొప్పదండి ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్య తెలంగాణ సాధ్యమౌతుందని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు శ్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ్ అభియాన్ పోషణ్ పక్వాడ ముగింపు కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించగా ఆయన పాల్గోని మాట్లాడారు. ఈ సందర్భంగా పిల్లలు తల్లులు పౌష్టికాహారాన్ని తీసుకుంటేనే ఎదుగుదల ఉంటుందని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్నసౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ స్వరూప, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ త్రిపల్ సింగ్, అంగన్‌వాడి సూపర్‌వైజర్ రమాదేవి, మెప్మా ఎండిఎం మానస, అంగన్‌వాడి ఉపాధ్యాయులు రిసోర్స్ పర్సన్లు, ఐజిఎస్ సిబ్బంది పాల్గోన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాలు సాధిస్తాం

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధిద్దామని ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావులు అన్నారు. దొడ్డి కొమురయ్య 96వ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని ఆర్జాలబావి స్టేజి వద్ద గల దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమురయ్య పాత్ర కీలక మైందని కొనియాడారు. భూమి, భుక్తి, తరతరాల బానిస బతుకుల విముక్తి కోసం పోరాడి తుపాకి తూటాలకు నేలకొరిగిన తెలంగాణ తొలి అమరుడని కొనియాడారు. కొమురయ్య స్ఫూర్తితో



మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న మనం అదే స్ఫూర్తితో దొరల తెలంగాణను పాతిపెట్టి బహుజన తెలంగాణ సాధించాలని పిలుపునిచ్చారు. మేకల యాదన్న యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్‌కుమార్, డిప్యూటీ డైరెక్టర్ సల్మాభాను, బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, ఎస్సీ వెల్ఫేర్ సూపరిం టెండెంట్ బొబ్బల గోపాలకృష్ణ యాదవ్, ప్రజాప్రతినిధులు మందడి సైదిరెడ్డి, చీర పంకజ యాదవ్, పిల్లి రామరాజు యాదవ్, తరాల పరమేష్ యాదవ్, లొడంగి గోవర్ధన్, మామిడి పద్మ ప్రసాద్ యాదవ్, చల్లా కోటేష్ యాదవ్, బెల్లి నాగరాజు యాదవ్, జెట్టి శ్యామ్ యాదవ్, అల్లి వెంకన్న యాదవ్, సుంకరబోయిన సత్యనారాయణయాదవ్‌, కొమ్మనబోయిన సైదులు యాదవ్, నల్లబెట్టి పురుషోత్తం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

నడిగూడెం, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొము రయ్య జయంతిని సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి తదితరులు కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చురుకైన పాత్ర పోషించి అతి చిన్నవయస్సులోనే మృతి చెందారన్నారు. వెట్టి చాకిరీ, దోపిడికి వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ప్రభుత్వం అధికారకంగా జయంతి వేడుకలను నిర్వహిస్తుంది. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రామలక్ష్మి, ఎవో రాజగోపాల్ రావు, ఆర్ఐ గోపాలకృష్ణ, ఏపీవో నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

మునగాల, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)



పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ తెలిపారు. మండల కేం ద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 129 మంది విద్యార్థులకు గాను తొలి రోజు జరిగిన తెలుగు పరీక్షకు 129 మంది విద్యార్థులు హాజరయ్యారు. అదే విధంగా సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 170 మంది విద్యార్థులకు గాను 170 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎస్ఐ లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## కంటి వెలుగు శిబిరం పరిశీలన

నడిగూడెం, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)



మండలంలోని కరివిరాల గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కళ్లద్దాలు ఎంత మందికి పంపిణీ చేశారో, ఆపరేషన్లకు ఎంపికైన వారి వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దృష్టి లోపాలు ఉన్న వారంతా శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకునేలా గ్రామం లో తెలియపరచాలన్నారు. ఆపరేషన్లకు ఎంపికైన వారి వివరాలను ఎప్పటి కప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రారంభమైన పది పరీక్షలు

నడిగూడెం, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. తెలుగు పరీక్షకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 135 మంది విద్యార్థులు హాజరయ్యారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 180 మంది విద్యార్థులకు గాను 179 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా ఒక్క విద్యార్థి గైర్హాజ రయ్యారని ఎంఈవో సలీం షరీఫ్ తెలిపారు. ఉదయం 8:30 గంటలకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను విధించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్, తాగు నీటి సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరి ంటెండెంట్లు వెంకటయ్య, శోభన్‌బాబు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు కృష్ణారెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)

న్యాయవాదుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, నిరంతరం న్యాయవాదుల సంక్షేమం కోసం పాటుపడతానని నూతనంగా నల్లగొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నేతి రఘుపతి పేర్కొన్నారు. సోమవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘుపతితో పాటు కార్యదర్శిగా జనిగల రవికుమార్, ఉపాధ్యక్షులుగా ఐతగోని లాల్ బహదూర్‌గౌడ్, మోర ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా దాసరి యాదగిరి, క్రీడల కార్యదర్శిగా ఏర్పుల కామేష్, సహాయ కార్యదర్శిగా పెరుమాళ్ల శేఖర్, కార్యవర్గ సభ్యులుగా నాగిరెడ్డి, సిహెచ్. నాగరాజు, కీసరి శ్రీనివాసరెడ్డి, కొండా శ్రీనివాస్, కిషోర్‌కుమార్‌లచే ఎన్నికల అధికారి అనంతరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎన్నికైన




కార్యదర్శి జనిగల రవికుమార్ మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి, న్యాయస్థానాలకు బార్ అసోసియేషన్ సంపూర్ణ సహకారం అందించి కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీని న్యాయవాదులు లింగంపల్లి శ్రీనివాస్, మొద్దు శ్రీనివాస్‌రెడ్డి, గాలి అమరేందర్‌రెడ్డి, కె. జవహర్‌లాల్, భీమార్జున్‌రెడ్డి, జవహర్‌లాల్, రామచందర్‌రావు, మామిడి ప్రమీల, శ్రీనివాస్‌రెడ్డి, బ్రహ్మచారి, వెంకటేశ్వర్లు తదితరులు ఘనంగా సన్మానించారు.

## పేపర్ లీకేజీల తెలంగాణగా మార్చిన కెసిఆర్

మర్రిగూడ, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తానన్న ముఖ్యమంత్రి కెసిఆర్ పేపర్ లీకేజీల తెలంగాణగా మార్చా డని, యువత ఉద్యోగ అవకాశాలపై ఉక్కుపాదం మోపిన రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని మర్రిగూడ మండల కాం గ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిరపంగి శ్రీనివాస్ అన్నారు. సోమవార ం మండల విలేకరులతో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతిని కల్పిస్తామన్న తెలంగాణ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించకుండా పెడదోవ పట్టిస్తుందన్నారు. టిఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో పిజిలు, డిగ్రీలు చదివిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించకపోవడంలో ప్రభుత్వం



విఫలమైందన్నారు. బంగారు తెలంగాణ కు బదులుగా లీకేజీల తెలంగాణకు ప్రాధాన్యమిస్తూ విద్యా ర్థుల భవిష్యత్తో చెలగాట మాడుతున్నా రన్నారు. మొన్న టిఎస్ పిఎస్సి ప్రశ్నాపత్రాల లీకేజీ, నేడు పదవ తరగతి పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ చేయడంపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో అ భద్రత, యువతకు ఉపాధి కల్పన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన తహసీల్దార్

నిడమనూరు, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)



మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు మండల విద్యాశాఖ అధికారి బాలు తెలిపారు. మండలంలోని ముకుందాపురం ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 81 మంది విద్యార్థులకు గాను 81 మంది, నిడమనూరు ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 188 మంది విద్యార్థులకు గాను 187 మంది, మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో 180 మంది విద్యార్థులకు 179 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలను తహసీల్దార్ ప్రమీల, ఫ్లయింగ్ స్క్వాడ్ శంకరయ్యలు సందర్శించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంఈవో తెలిపారు.

## కెజిబివిలో పోషణ పఖ్వాడ కార్యక్రమం

నిడమనూరు, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త)

పోషణ పక్షోత్సవాల్లో భాగంగా చివరి రోజైన సోమవారం మండల కేంద్రంలోని కెజిబివిలో పోషణ పఖ్వాడ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిరుధాన్యాల గురించి అవగాహన కల్పించారు. చిరుధాన్యాల గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహు మతులను అందజేశారు. విద్యార్థి



నిలకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు నిర్వహించారు. రక్తం తక్కువగా ఉంటే బెల్లం, ఆకుకూరలు, ఎండు ఖర్జూర, పల్లీపట్టి వంటివి, బీట్‌రూట్, దానిమ్మ వంటి పండ్లు తీసుకోవడం వలన యుక్తవయస్సులో పిల్లలకు రక్తం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సైదాబేగం, ల్యాబ్ టెక్నీషియన్ మౌనిక, ఆశా వర్కర్ సుశీల, అంగన్‌వాడీ టీచర్ సుగుణ, రాజేశ్వరి, వహీద, పద్మజ, పద్మావతి, జాన్సీ, స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఉపాధ్యాయులు సైదమ్మ, షాహీన్ సుల్తానా, విజయలక్ష్మి, శ్వేత, నాగలక్ష్మి, చంద్రకళ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

## తొలి రోజు పరీక్షకు 56 మంది గైర్హాజరు



నల్లగొండ టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 107 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించారు. ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు పటిష్ట బందోబస్తు మధ్యన నిర్వహించారు. దీంతో ఉదయం 8 గంటల నుండే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. ఐదు నిమిషాల నిబంధన అమలులో ఉండడంతో విద్యార్థులు ఉరుకుల పరుగుల మీద పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. తెలుగు పరీక్షకు 19216 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 19164 మంది విద్యార్థులు హాజరయ్యారు. సప్లిమెంటరీకి 21 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 17 మంది పరీక్ష రాశారు. మొత్తం 56 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జనరల్‌లో 52 మంది విద్యార్థులు సప్లిమెంటరీలో 4 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో పాటు చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ అధికారులు పరీక్షను పర్యవేక్షించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి తెలిపారు.



### పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్:

పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, సెయింట్ ఆల్ ఫ్రెండ్స్ పాఠశాలల్లోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

# ఘనంగా దొడ్డి కొరమయ్య జయంతి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు,నిజాం నిరంకుశ పాలనపై పోరాటం చేసిన దొడ్డి కొమరయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డితో కలిసి దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి నడిపించి అమరుడైన దొడ్డి కొమరయ్యను తెలంగాణ ప్రభుత్వం గుర్తించి జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. నిజాం కాలం నాటి దేశ్‌ముఖ్‌ల, భూస్వాముల దోపిడికి ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య అని ప్రశంసించారు. ఆయన సేవలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్ళాలని అన్నారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి దొడ్డి కొమరయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అమరుడైన దొడ్డి కొమరయ్య జయంతి ఏప్రిల్ 3, వర్ధంతి జులై 4లను అధికారికంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం 2023 ఏప్రిల్ 2న ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటంలో వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి దోపిడీకి వ్యతిరేకంగా పోరాటంలో ధైర్యంగా ఎదుర్కొని పోరాటం చేసి తొలి అమరుడైన దొడ్డి కొమరయ్య ధైర్యాన్ని, సేవలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, భాస్కర్‌రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లిఖార్జునరెడ్డి, విశ్రాంతి ఐఎఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, కెవిపిఎస్ నుండి పాలడుగు నాగార్జున, బిసి సంక్షేమ సంఘం నుండి వైద్యుల సత్యనారాయణ, నేలపట్ల సత్యనారాయణ, లొడంగి గోవర్ధన్, తరాల పరమేష్ యాదవ్, మేకల యాదన్న , వొలి సమీర్ కుమార్, బిసి సంక్షేమం అధికారిణి పుష్పలత, షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారిణి సల్మాభాను, డిపిఆర్ఓ శ్రీనివాస్, పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఈఈ ముజీబొద్దిన్, గనుల భూగర్భశాఖ ఏడి వెంకటేశ్వర్‌రావు, ఉద్యానశాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు, వివిధ సంఘాల నాయకులు, కలెక్టర్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :



సోమవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అందించిన వినతులు, ఫిర్యాదులను అధనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలన్నారు. భూసంబంధిత సమస్యలు, ల్యాండ్ సర్వే, రెండు పడక గదుల ఇండ్లు, పంచాయితీ రాజ్‌శాఖ, ఇతర శాఖలకు సంబంధించిన 37 దరఖాస్తులు అందజేశారు. హమాలీ చార్జీలు పెంచాలని మహిళా కార్మికులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏ.ఓ మోతిలాల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సిబ్బంది కుటుంబాలకు బాసటగా పోలీస్ భద్రత స్కీమ్

సూర్యాపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:



గరిడేపల్లి పీఎస్ నందు ఏఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తూ జానకిరాములు అనారోగ్యంతో ఆకాలంగా మృతి చెందారు. మృతి చెందిన జానకిరాములు కుటుంబ సభ్యులకు పోలీస్ భద్రత ఇన్సూరెన్స్ స్కీం ద్వారా నగదు చెక్కులను జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేస్తూ అకాల మరణం పొందిన సిబ్బంది కుటుంబాలను తెలంగాణ పోలీస్ శాఖ అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. దివంగత సిబ్బంది కుటుంబాలకు పోలీస్ భద్రత స్కీమ్ బాసటగా నిలుస్తుందని, జానకిరాములు కుటుంబం యొక్క సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ సురేష్‌బాబు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జిల్లా సంఘం అధ్యక్షులు రామచందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వోహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచారు ్య లు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

ఆలేరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:



ఆలేరు మున్సి పల్ కేంద్రంలో 6వ వార్డు బహదూర్ పేటకు చెందిక కూళ్ల చంద్రమౌలి ఇటీవల అనారోగ్యంతో గురి కావడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయ నిధితో పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, కౌన్సి లర్ రాయపురం నర్సి ంహులు ఆధ్వర్యంలో సోమవారం రోజున 60000 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రెటరీ జెనరల్ కుండే సంపత్, సింగల్ విండో డైరెక్టర్ కుళ్ల సిద్దులు, వెంకటేష్, యూత్ అద్యక్షులు పూల శ్రవణ్, 6వ వార్డు అద్యక్షులు వస్పరి బాలయ్య, యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, పత్తి వెంకటేష్, సంగి నాగరాజు, ఎస్‌కే మహమ్మద్, ఎండీ ఫయాజ్ కిట్టు, రాయపురం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సరైన పౌష్టికాహారం తీసుకోవాలి - సీడీపీవో గంధం పద్మావతి

తిరుమలగిరి సాగర్, ఏప్రిల్ 3,



ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ సరైన పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. సోమవారం తిరుమలగిరి సాగర్ మండలం రంగుండ్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్‌లో భాగంగా పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సిరు ధాన్యాలు, తృణ ధాన్యాలు పెసర్లు, సజ్జలు, జొన్నలు, రాగులు తదితర పోషక విలువలు కలిగిన పదార్థాలు తీసుకోవాలని అమె సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంగోతు నీలా కోట్యానాయక్, ఎంపీటీసీ అంగోతు అమ్లీ, సూపర్ వైజర్ నాగమణి, శాంతి, లక్ష్మి, జయశ్రీ, మంగమ్మ, నాగమణి, వినోద్ తదితరులు ఉన్నారు.